



గృహలక్ష్మి వైభవం

రాష్ట్రంలో మహిళలకు నెలనెలా రూ.2 వేల ఆర్థిక సాయం అందించే 'గృహలక్ష్మి' పథకం ప్రారంభించి మూడేళ్లు పూర్తైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు కట్టడాలను శనివారం గులాబీ రంగు వెలుగుతో మెరిసిపోయేలా చేశారు. బెళగావి కిత్తూరు రాణి చెన్నమ్మ విగ్రహం, సువర్ణసౌధ, చారిత్రక హంపీలో రాతిరథం గులాబీ వన్నెల్లో మురిపించారిలా.. మరికొన్ని చారిత్రక కట్టడాలకూ ఈ సొబగులద్దారు - న్యూస్‌టుడే బృందం

లాల్‌బాగ్ గుండెల్లో గునపాలు

సొరంగ మార్గానికి వ్యతిరేకంగా భాజపా ఆధ్వర్యంలో ఆందోళన

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సిల్క్ బోర్డు నుంచి హెబ్బాళ వరకు సొరంగ మార్గాన్ని నిర్మిస్తే లాల్‌బాగ్ సంరక్షణకు ముప్పు ఎదురవుతుందని భాజపా నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె నేతృత్వంలో లోక్‌సభ సభ్యులు తేజస్వి సూర్య, పీసీ మోహన్, డాక్టర్ మంజునాథ్, ఎమ్మెల్యేలు సీకే రామమూర్తి, రవి సుబ్రహ్మణ్య, పర్యావరణవేత్త యల్లప్పరెడ్డి తదితరులు ఈ అంశంపై ఆదివారం నగరంలో భారీ ఆందోళన నిర్వహించారు. ఉద్యానవనాల్లో ఐదు శాతం భూములను ప్రజావసరాలు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అనువుగా ప్రభుత్వం బిల్లును రూపొందించిందని తేజస్వి సూర్య ఆందోళన వ్యక్తం చేశారు. సొరంగ మార్గం నిర్మాణంతో లాల్‌బాగ్ చెరువు, వందల కోట్ల ఏళ్ల చరిత్ర ఉన్న ఏకశిలా బెట్ట తదితరాలకు ముప్పు ఎదురవుతుందని గుర్తుచేశారు. బెట్టపై కూర్చుని ప్రభుత్వానికి, సొరంగ మార్గానికి వ్యతిరేకంగా ఆందోళనకారులు నినాదాలు చేశారు.



ఆందోళనలో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, ఎంపీలు తేజస్వి సూర్య, పీసీ మోహన్, డాక్టర్ మంజునాథ్ తదితరులు



లాల్‌బాగ్ కొండగట్టుపై పడుకుని నిరసన వ్యక్తం చేస్తున్న సీనియర్ సిటిజన్లు



లాల్‌బాగ్ కొండగట్టుపై బైఠాయించిన ఆందోళనకారులు

కొండంత ఏనుగు.. ఊరంతా పండగ!

మైసూరు, న్యూస్‌టుడే : అడవుల నుంచి కదలివచ్చిన ఏనుగులు.. రాచనగరిని సందడిలో ముంచెత్తుతున్నాయి. చారిత్రక మైసూరు జంబూ సవారీలో పాల్గొనేందుకు ఇప్పటికే ప్యాలెస్ మైదానానికి చేరుకున్న ఏనుగులకు మావటీలు ఆహారం పెట్టి, స్నానాదుల్ని చేయించి సాధనకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు వాటిని వీక్షించేందుకు సందర్శకులను అనుమతిస్తూ వచ్చిన అధికారులు.. ఇకపై పెద్దలకు రూ.100, బాలలకు రూ.50ను టికెట్ ధరగా నిర్ణయించారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో ఆ టికెట్లను రద్దు చేస్తున్నామని అటవీ శాఖ మంత్రి రామలింగారెడ్డి ప్రకటించారు. జిల్లాధికారి జి.లక్ష్మీకాంత రెడ్డి సలహా మేరకు అటవీశాఖ అధికారులు మొదట టికెట్లను ప్రవేశపెట్టారు. ఏనుగులను వీక్షించేందుకు వచ్చే వారి నుంచి వసూలయ్యే మొత్తం ఏనుగులు, మావటీల సంక్షేమానికి ఉపయోగించాలని విక్రయాలు చేపట్టారు. ప్రజాగ్రహాన్ని గుర్తించి, ఒక్క రోజులోనే అటవీశాఖ రద్దు చేసింది.



కరిరాజు వెడలె.. : రాచనగరి వీధులను సంబరంలో ముంచెత్తిన ఏనుగుల సాధన ఘట్టం



ఏనుగులను తూకం వేస్తున్న సిబ్బంది

ఏనుగుల బరువులు..

జంబూ సవారీకి సాధన (తాలీము) ప్రారంభించేందుకు ముందస్తుగా అటవీశాఖ అధికారులు, మావటీలు వాటి బరువును తూకం వేయించారు.. అన్నింటి కన్నా ఎక్కువ తూకం శ్రీకంఠ ఉన్నట్లు గుర్తించారు. ఏనుగులు, వాటి బరువులు (కిలోల్లో) వరుసగా ఇలా ఉన్నాయి. శ్రీకంఠ (5,770), మహేంద్ర (5,490), ధనుంజయ (5,480), ప్రశాంత (5,190), ఏకలవ్య (5,610), గోపి (5,170), శ్రీరామ (4,820), కావేరి (3,075), లక్ష్మి (3,920). తాలీము, ఇతర అభ్యాస ప్రక్రియలో ఏనుగులతో కలిసి రీల్ చేయడం, సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పెట్టడంపై ఈసారి నిర్బంధాన్ని విధిస్తున్నామని అటవీశాఖ అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రకాశ్‌రాజ్‌కు నిరసన సెగ

ధార్వాడ, న్యూస్‌టుడే : కర్ణాటక విద్యావర్ధక సంఘం 50వ వార్షికోత్సవాల ముగింపు సదస్సుకు విచ్చేసిన బహుభాషా నటుడు ప్రకాశ్‌రాజ్‌కు వ్యతిరేకంగా కొన్ని సంఘాలు ధర్నాకు దిగాయి. భాజపాకు చెందిన సవితా అమరశెట్టి, రాహుల్ మల్లిగవాడ నేతృత్వంలోని ప్రతినిధులు 'గో బ్యాక్ ప్రకాశ్ రాజ్' అంటూ నినాదాలు చేయగా, ప్రకాశ్‌కు మద్దతుగా వచ్చిన వారు 'ప్రకాశ్ రాజ్‌కు స్వాగతం' అంటూ నినాదాలు చేశారు. నటునికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిని పోలీసులు వాహనంలోకి ఎక్కించుకుని అక్కడి నుంచి తరలించారు. విద్యావర్ధక సంఘం ముందు ఏర్పాటు చేసిన నటుని బ్యానర్‌కు కొందరు మసి పూసి దాన్ని చించి వేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం నటుడ్ని పోలీసులు భద్రత మధ్య తీసుకువెళ్లారు.



నినాదాలు చేస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

నాగేంద్ర రాజీనామా అంగీకారం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ప్రణాళిక, గణాంక శాఖ మంత్రి బి.నాగేంద్ర ఇచ్చిన రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదించారు. నాగేంద్ర శుక్రవారం ఇచ్చిన రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లోక్‌భవనకు శనివారం పంపించారు. రాజీనామాను ఆమోదించాలని సిఫార్సు చేశారు. మంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టిన నెలలోనే ఆయన పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. పార్టీ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన రాజీనామా చేశారని ఉప ముఖ్యమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ పేర్కొన్నారు. నాగేంద్ర రాజీనామాతో మంత్రివర్గంలో ఖాళీల సంఖ్య రెండుకు చేరుకుంది. తమకు మంత్రిపదవులు కావాలని ఎం.కృష్ణప్ప, టీబీ జయచంద్ర పట్టుబడుతున్నారు. వారిద్దరితో పాటు మహిళా కోటాలో మంత్రి పదవి కోసం ఖనీజా ఫాతిమా, రూపా శశిధర్, ఉమాశ్రీ, గాయత్రి, లక్ష్మీ హెబ్బాళ్కర్ తదితరులు రేసులో కొనసాగుతున్నారు. ఖాళీలను భర్తీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ సీఎం డీకే శివకుమార్ హస్తినకు వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పార్టీ సూచించిన వారికి కాకుండా, ముఖ్యమంత్రి తన వివేచనతో మంత్రివర్గాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఉందని మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ స్పష్టం చేశారు. అవసరమైతే ఇప్పటికే మంత్రులుగా అవకాశం కల్పించిన సీనియర్లకు పార్టీ బాధ్యతలు, ఇతర కార్పొరేషన్ల బాధ్యతలు అప్పగించి యువతకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఆయన సూచించారు. ఈ అన్ని అంశాలపైనా హస్తినలో పార్టీ పెద్దలతో ముఖ్యమంత్రి చర్చించి, తదుపరి నిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉంది.



నెలకిందటే.. నాగేంద్ర ఇలా ప్రమాణస్వీకారం.. అంతలోనే చేదు బాట

కారాగారానికి జ్ఞానేంద్ర

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పశు వైద్యాధికారుల నియామకాల్లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారి జ్ఞానేంద్ర కుమార్ గంగ్వార్‌ను న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. కోరమంగలలోని ఒకటో ఏసీఎంజే కోర్టు న్యాయమూర్తి నివాసంలో ఆయనను హాజరు పరిచారు. నేడు (సోమ) మళ్లీ కోర్టులో ఆయనను హాజరు పరచాలని సూచించారు. న్యాయమూర్తి ఆదేశాలతో జ్ఞానేంద్రను సీఐడీ అధికారులు పరప్పన అగ్రహార కారాగారానికి పంపించారు. విధానసౌధ ఠాణాలో జ్ఞానేంద్ర, శివశంకర్ సాహుకార్, మరికొందరు సభ్యులపై ఇప్పటి వరకు 4 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. జ్ఞానేంద్ర నుంచి మరిన్ని వివరాలను రాబట్టేందుకు మరోసారి తమ అదుపునకు అప్పగించాలని న్యాయమూర్తిని కోరతామని సీఐడీ అధికారులు తెలిపారు.

ఐసిస్ మద్దతుదారుకు ఏడేళ్ల కారాగార శిక్ష

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : నిషేధిత ఐసిస్ సంఘటనతో కలిసి ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు రూపొందిస్తున్న ఆరోపణలపై అరెస్టయిన అల్ హింద్ ఐసిస్‌కు చెందిన సయ్యద్ ఫసియుర్ రెహమాన్‌కు ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.48 వేల జరిమానా విధించిందని సంబంధిత అధికారులు ఆదివారం ధ్రువీకరించారు. బెంగళూరు పోలీసులు, జాతీయ దర్యాప్తు సంస్థ ప్రతినిధులతో కలిసి 2020 జనవరి 10న నిందితుడ్ని అరెస్టు చేశారు. అల్ హింద్ ఐసిస్‌కు సంబంధించి ఎన్ఐఏ ఇప్పటి వరకు 20 మంది నిందితులపై మూడు అభియోగపత్రాలను దాఖలు చేసింది. ఒక నిందితుడు- హనీఫ్ ఖాన్ తన నేరాన్ని అంగీకరించడంతో 2026 జులై 14న శిక్షను ప్రకటించింది. ఈ ఉగ్రవాద కార్యకలాపాలకు సూత్రధారిగా ఉన్న మెహబూబ్ పాషా బెంగళూరు గురప్పనపాళ్యలోని తన నివాసంలో పలుసార్లు సమావేశాలను నిర్వహించాడు. దేశ వ్యతిరేక కార్యకలాపాలు, మతఘర్షణలు రెచ్చగొట్టడం, 'టార్గెట్ కిల్లింగ్'లే లక్ష్యంగా వీరి సమావేశాలు ఉండేవి. సయ్యద్ ఫసివుర్ రెహమాన్ ఈ సమావేశాల్లో పాల్గొనేవాడు. సభ్యులకు శిక్షణ ఇచ్చేందుకు ఒక స్పోర్ట్స్ షోరూమ్ నుంచి టెంట్లు, కత్తులు, తదితరాలను కొనుగోలు చేసుకున్నాడని ప్రాథమిక విచారణలో ఎన్ఐఏ గుర్తించింది. నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

ప్రాణం తీసిన 'మాంసం ముక్క'

బెళగావి, న్యూస్‌టుడే : మాంసం ముక్క కోసం జరిగిన గొడవలో సతిరామ్ (30) అనే వ్యక్తి ఆగస్టు 23న హత్యకు గురయ్యాడు. ఈ కేసులో అరుణ్‌కుమార్ బలిష్టర్ చౌహాన్ (32) అనే వ్యక్తిని ఘటప్రభ ఠాణా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వీరిద్దరూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఫిలిబిత్ జిల్లా కబీర్ గంజ్ గ్రామానికి చెందిన వారు. మూడలగి తాలూకా హుణశ్యాళ గ్రామంలో ఉంటూ ఒక ఉక్కు పరిశ్రమలో పని చేసేవారు. ఆగస్టు 23న ఇతర కార్మికులతో కలిసి తమ షెడ్డులో మద్యం, మాంసంతో పార్టీ చేసుకున్నారు. మద్యం మత్తులో మిగిలిన మాంసం ముక్క కోసం వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. మద్యం మత్తులో పక్కనే ఉన్న కత్తి అందుకుని సతిరామ్ ఛాతీలో పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదవశాత్తు కిందపడినప్పుడు కత్తి గుచ్చుకుందని బాధితుడ్ని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించేందుకు ప్రయత్నించాడు. చికిత్స ప్రారంభించేలోగా సతిరామ్ మరణించడంతో అరుణ్‌కుమార్ పరారయ్యాడని ఎస్పీ కె.రామరాజన్ తెలిపారు. గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశాక.. హత్యకు దారితీసిన ఈ వివరాలు వెల్లడయ్యాయని వివరించారు.

కేపీఎస్సీ.. అవినీతిమయం

కుమారస్వామి ఆరోపణలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్ (కేపీఎస్సీ) చేపట్టిన నియామకాల్లో భారీస్థాయిలో అవినీతి జరిగినట్లు కేంద్రమంత్రి కుమారస్వామి ఆరోపించారు. అవినీతి జరగకుండా నియంత్రించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఆదివారం ఇక్కడ జేడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేపీఎస్సీ నిర్వహించిన సహాయక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఏఈఈ), పశువైద్యుల నియామకాల్లో అవినీతి అక్రమాలు ఎక్కువని తప్పుబట్టారు. కేపీఎస్సీపై ప్రజల్లో నమ్మకం పోతుందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని తెలిపారు. గతంలో తనకు పూర్తి అధికారం ఉంటే కేపీఎస్సీను రద్దు చేస్తానని ఓమంత్రి ప్రకటించారని, ఇప్పుడు అధికారం ఉండగా ఎందుకు ఆ సంస్థలో నెలకొన్న అక్రమాలను సరి చేయలేదని ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నానని, ఎవరి ఒత్తిళ్లకూ లొంగకుండా దళిత వర్గానికి చెందిన వ్యక్తిని కేపీఎస్సీ అధ్యక్షుడిని చేశారని గుర్తు చేశారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. కేవలం ప్రకటనలు చేసి చేతులు దులుపుకొంటున్నారని విరుచుకుపడ్డారు. సంస్థలో అవినీతి అక్రమాలు జరగకుండా నిజాయితీగా పని చేయాలని ముఖ్యమంత్రికి హితవు పలికారు. వాల్మీకి అభివృద్ధి మండలిలో రూ.87కోట్ల అక్రమాలు, గృహలక్ష్మి పథకంలో రూ.5 వేల కోట్ల వినియోగం గురించి ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నాగేంద్ర రాజీనామా చేసిన తర్వాత కూడా భాజపా చేపట్టిన పాదయాత్రలో జేడీఎస్ పాల్గొనదని, కేవలం మద్దతు ఇస్తుందని స్పష్టంచేశారు. పాదయాత్ర గురించి భాజపా నేతలు తమతో చర్చించలేదన్నారు.



మాట్లాడుతున్న కుమారస్వామి

ఆమెవెంట వెళితే.. నిలువు దోపిడీ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : డేటింగ్ యాప్‌లో పరిచయమైన యువతి మాటను విశ్వసించి వెళ్లిన ఒక వ్యక్తి (33) నిలువు దోపిడీకి గురయ్యాడు. చందాపురకు చెందిన అతను ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగి. గత కొద్ది నెలలుగా డేటింగ్ యాప్‌ను వినియోగిస్తున్నాడు. పూనం పేరిట పరిచయమైన యువతి కలుద్దాం అని పిలవడంతో ఎలక్ట్రానిక్ సిటీకి వెళ్లాడు. హులిమంగలలోని పబ్‌కు వెళదాం అని చెప్పి, తన కారు ఎక్కమని అతనికి ఆమె సూచించింది. కారులో ఇంధనం నింపుకొని వెళదామంటూ చెప్పగా అతను అంగీకరించాడు. కొంతదూరం వెళ్లిన అనంతరం నిర్జన ప్రదేశంలో ఆమె కారు నిలిపింది. వెంటనే అక్కడకు వచ్చిన నలుగురు అపరిచితులు కారు ఎక్కారు. అతన్ని బెదిరించి, ఫోన్ నుంచి నగదు బదిలీ చేయించుకున్నారు. ఏటీఎం కార్డు తీసుకుని, పిన్ నంబరు తెలుసుకుని నగదు డ్రా చేసుకున్నారు. క్రెడిట్ కార్డు పిన్ నంబరు మార్చి మరో ఖాతాకు రూ.3.2 లక్షల నగదు బదిలీ చేయించుకున్నారు. చివరిగా అతన్ని మెట్రో స్టేషన్ సమీపంలో కారు దించి అందరూ పరారయ్యారు. బాధితుని ఫిర్యాదుతో హెబ్బగోడి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

హనూరులో వార్ పాత్ర?

చామరాజనగర, న్యూస్‌టుడే : హనూరు శాగ్య అటవీ విభాగంలో ఆగస్టు 15న వేకువ జామున కాల్పులు జరిగిన అనంతరం మావోయిస్టుల సానుభూతి పరులు ఆ ప్రాంతానికి వచ్చి వెళ్లినట్లు అంతర్గత భద్రత విభాగం పోలీసులు గుర్తించారు. హనూరు అటవీశాఖ కార్యాలయంపై దాడి, వీరోపకరణాలను ధ్వంసం చేసిన ఘటనలోనూ వారి పాత్ర ఉందని ఇప్పటి వరకు నిర్వహించిన దర్యాప్తులో గుర్తించారు. దీనికి సంబంధించి నిందితులను అరెస్టు చేసేందుకు సీఐడీ నాలుగు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తోంది.

చులకన మాటలతో కుమారకే చేటు

● మండిపడిన మంత్రి బాలకృష్ణ

రామనగర, న్యూస్‌టుడే : కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి తన భార్య ఫోన్ కూడా ట్యాప్ చేయించారని రాష్ట్ర మంత్రి హెచ్‌సీ బాలకృష్ణ ఆరోపించారు. తన వ్యక్తిగత సహాయకుడు, తమ సముదాయానికి చెందిన ఒక మఠాధిపతి ఫోన్‌నూ ట్యాపింగ్ చేయించిన ఆయన ఒక్కలిగ సముదాయానికి హితవచనాలు చెప్పేందుకు సిగ్గుపడాలని హితవు పలికారు. నెలమంగలకు చెందిన ఒక వ్యక్తికి తుపాకీ చూపించి బాలకృష్ణ బెదిరింపులకు పాల్పడ్డారంటూ కుమారస్వామి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 'తుపాకీ ఎక్కడ ఉంది? నా దగ్గర తుపాకీ ఉంటే, దానితోనే నన్ను కాల్చమనండి. తుపాకీ ఉంచుకునేందుకు నాకు అనుమతి లేదు. ఆయుధాలు చూపించి, బెదిరించి రాజకీయాలు చేసే అవసరం లేదు. హిట్ అండ్ రన్ ప్రకటనలు ఇవ్వడం మీకు అలవాటు. చేసిన ఆరోపణలు ముందుగా నిరూపించండి. లేదంటే ఇకపై బాలకృష్ణ గురించి ఎప్పుడూ మాట్లాడను అని బహిరంగ క్షమాపణలు చెప్పండి' అంటూ డిమాండ్ చేశారు. కుమారస్వామి ఎన్ని ఆరోపణలు చేసినా, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తన వ్యక్తిగత, రాజకీయ జీవితాలు పారదర్శకంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉంటానని ప్రకటించి, మళ్లీ కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లిన ఆయన మళ్లీ కర్ణాటకలోనే ఉంటానని ప్రకటించడం కుమార మానసిక అస్థిరత్వానికి అద్దం పడుతున్నాయని చెప్పారు. మండ్య, రామనగరలో తన కుమారుడ్ని పోటీలో నిలిపి గెలిపించుకోలేక, ఇప్పుడు కాంగ్రెస్‌ను దుయ్యబడితే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. తన రాజకీయాలు తాను చేసుకోకుండా, ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవడం, అందరినీ తక్కువ చేసి మాట్లాడితే మీరే చులకన అవుతారని హితవు పలికారు.



హెచ్‌సీ బాలకృష్ణ

కావేరి నిర్వహణ పెనుసవాల్

మైసూరు, న్యూస్‌టుడే : కావేరి పరీవాహక ప్రదేశంలోని నాలుగు జలాశయాలకు 17 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండగా.. 24,500 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదవుతోంది. తమిళనాడుకు నిత్యం తొమ్మిది వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరి నీటి నిర్వహణ ప్రాధికార ఇప్పటికే సూచనలు చేసింది. ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండడంతో సూచించిన మొత్తం కన్నా ఎక్కువ నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో కేఆర్ఎస్ నుంచి 7,178 క్యూసెక్కులు, కబిని నుంచి 8260 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. కబిని, కేఆర్ఎస్, హేమావతి, హారంగి జలాశయాల్లో ప్రస్తుతం 81.87 టీఎంసీల నీరు ఉంది. అన్ని జలాశయాల్లోని నీటి సామర్థ్యంతో పోల్చితే 71 శాతం నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఈ నాలుగు జలాశయాల్లో 113.33 టీఎంసీల నీరు (98 శాతం) ఉండేది. కబినికి ప్రస్తుతం 4261 క్యూసెక్కులు, హేమావతికి 1892 క్యూసెక్కులు, కేఆర్ఎస్‌కు 6377 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నప్పటికీ నీటిని పరిమితంగా, జాగ్రత్తగా వాడుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు రైతులు, ప్రజలకు సూచిస్తూ వస్తున్నారు.



కబిని నుంచి విడుదల అవుతున్న నీరు

జనగణనలో ఓబీసీలకు చోటే లేదాయె

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన ప్రశ్నావళిలో ఓబీసీ కాలం చేర్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ డిమాండ్ చేశారు. ఆ పని చేయకపోతే శీతాకాల పార్లమెంట్ సమావేశాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. బీదర్‌లో ఆదివారం బీసీ సంఘాలు, ఈడిగ సంఘాల అధ్వర్యంలో సామాజిక తత్వవేత్త నారాయణ గురు, మాజీ ముఖ్యమంత్రి దివంగత దేవరాజ అరసు జయంత్యుత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్‌గౌడ మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం చేపట్టిన జనగణనలో ఓబీసీ కాలం చేర్పించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల విషయంలో వివక్ష చూపుతోందని తప్పుబట్టారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాలపై దేశవ్యాప్తంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సెప్టెంబరు 20న హైదరాబాద్‌లో జాతీయ ఓబీసీ సదస్సు నిర్వహిస్తామని, 29 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని, సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశంలో కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్, గ్రామీణాభివృద్ధి-పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే, మాజీమంత్రి రహీమ్‌ఖాన్, బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, ప్రముఖులు డాక్టర్ రాజశేఖర్, రామకోటేశ్వరరావు, సంగయ్య గౌడ, ఆచార్య విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బీదర్ వేదికపై బీకే హరిప్రసాద్, జాజుల శ్రీనివాస్‌గౌడ, ఈశ్వర్ ఖండ్రే, రహీమ్‌ఖాన్ తదితరులు


భారీగా కేఏఎస్ అధికారుల బదిలీ

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : వివిధ శాఖల్లో సేవలందిస్తున్న 11 మంది కేఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. బదిలీ అనంతరం ఎస్.కాత్యాయిని దేవిని కిద్వాయి స్మారక గ్రంథి సంస్థకు సీఈఓగా, కర్ణాటక కౌశల్య అభివృద్ధి కార్పొరేషన్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా వైబీ కాంతరాజు, గ్యాస్ట్రో ఎంటిరోపాలజీ సైన్సెస్ అండ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సంస్థ ముఖ్య పాలనాధికారిగా ఎన్ సుశీలమ్మను నియమించారు. కొత్తగా బదిలీపై వెళ్లిన వారు- చేపట్టాల్సిన బాధ్యతల వివరాలు.. రవి ఎం.తిర్లాపుర (కర్ణాటక కౌశల్య అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్), డాక్టర్ బి.ఉదయ్ కుమార్ (వీబీజీ రామ్ జీ, సీఈఓ), డాక్టర్ ఎస్.నాగరాజు (జయదేవ ఆసుపత్రి, ముఖ్యపాలనాధికారి), జి.విశ్వనాథ్ (అటల్ బిహారి వాజ్‌పేయీ వైద్య మహావిశ్వ విద్యాలయం ముఖ్య పాలనాధికారి), అరుణ్ కుమార్ (రహదారి అభివృద్ధి కార్పొరేషన్, మేనేజింగ్ డైరెక్టర్), కుసుమ కుమారి (సంగీత విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్), డాక్టర్ కవితా యోగప్పనవర్ (జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ముఖ్య కార్యాచరణ అధికారి), బి.అభిజిత్ (ఆర్థిక శాఖలో సమన్వయ ఉపకార్యదర్శి). వీరంతా బదిలీ ఆదేశాలు అందుకున్నారు.

బాలికను కడతేర్చిన యువకుడికి జీవిత ఖైదు

బెళగావి, న్యూస్‌టుడే : తన ప్రేమను నిరాకరించిందన్న కక్షతో ఒక బాలిక (16)ను హత్య చేసిన అమీర లాలసాబ్ జమాదార్ (26) అనే యువకుడికి చిక్కోడిలోని న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షను విధించింది. తాను వెంటపడి అడుగుతున్నా ప్రేమను అంగీకరించలేదని 2021 ఆగస్టు 1న ఆమెపై హారోగేరి వద్ద దాడి చేసి, కత్తితో పొడిచి నిందితుడు పరారయ్యాడు. చికిత్స పొందుతూ ఆమె మరణించగా, నిందితుడు ఆత్మహత్యకు విఫలయత్నం చేశాడు. పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి, కారాగారానికి పంపించారు. అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

లీకు మీద లీకు.. చెరువులా షోకు


గొట్టాల నుంచి బయటకు వస్తున్న నీరు


వృథాగా ప్రవహిస్తున్న తాగునీరు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర వాసులకు వారం..పదిరోజులకు ఓ సారి తాగునీటిని అంది స్తున్నా..తాగునీటి సరఫరా చేసే గొట్టాలు లీకే జీతో చెరువును తలపిస్తోంది. నగర పాలికె అధి కారులకు ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకొన్నారు. ప్రస్తుతం యథా ప్రకారం గొట్టాలు లీకేజీ అవుతు న్నాయి. అల్లీపురం తాగునీటి చెరువు నుంచి బళ్లారి నగర వాసులకు తాగునీటిని అందిస్తు న్నారు. ప్రస్తుతం హెచ్చెల్సీ కాలువకు నీటిని విడుదల చేయడంతో..కాలువ నుంచి చెరువుకు తోడుతున్న నీటి గొట్టాలు వీఎస్కేయూ విద్యా లయం ప్రధాన ద్వారం ఎదు రుగా బళ్లారి - హొసపేటెకు వెళ్లే 63వ జాతీయ రహదారి పక్కనే లీకేజీ అవుతూ..కాలువ మాదిరిగా కిందకు ప్రవహిస్తు న్నాయి. ఈ నీటితో దిగువ భాగంలో చెరువును తలపిస్తున్నాయి. నగర పాలికెకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక వాసి నాగరాజు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మన కళ్లు ఎదురుగా మంచి నీరు వృథా అవుతుండటం బాధేస్తోంది. ఓ వైపు ఆయకట్టుకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతుండగా..మరోవైపు నగర వాసులకు వారం..పది రోజులకు ఓ సారి తాగునీటిని విడుదల చేస్తున్నారు. నగర పాలికె అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని లీకేజీ అవు తున్న గొట్టాలను మరమ్మతులు చేసి లీకేజీని అరికట్టాలని కోరారు.


లీకేజీ నీటితో చెరువును తలపిస్తున్న వైనం

భక్తిశ్రద్ధలతో మరియమ్మ జాతర


ఆరోగ్యమాత, మరియమ్మను దర్శనం చేసుకుంటున్న భక్తులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేవరు తాయి మరియమ్మ నవరు జయంత్యుత్సవం, బళ్లారి ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం 26వ జాతరోత్సవం-2026 కార్యక్రమం ఆదివారం సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. క్రిస్టియన్ మత గురువు డా. హెన్రీ డిసౌజా, బెంగ ళూరు విభాగం మత గురువు ఆరోగ్య సంతోష్‌కుమార్, క్రిస్టియన్ అభివృద్ధి మండలి రాష్ట్ర నిర్దేశకుడు జె. జి. రవికుమార్ నేతృత్వంలో స్థానిక కంటోన్మెంట్‌లో కింగ్‌డమ్ చర్చి నుంచి మరియమ్మ, ఆరోగ్యమాత, ఏసుప్రభు చిత్రపటాలతో ఊరేగింపును ప్రారంభించారు. వేలాది మంది భక్తులు ఊరేగింపులో పాల్గొని, బీఎంసీఆర్సీ ఆసుపత్రి ముందు నుంచి విద్యానగర్ కూడలి మీదుగా ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం వరకు సాగింది. అప్పటికే చేరుకున్న భక్తులు క్రిస్టియన్ మతగురువులను విద్యార్థులు పుష్పాలు వేసి స్వాగతం పలికారు. అనంతరం బెంగళూరు విభాగం క్రిస్టియన్ మత గురువు ఆరోగ్య సంతోష్ కుమార్ ప్రార్థన చేసి మరియమ్మ చిత్రపటం ఉన్న జెండాను ఎగురవేశారు. ప్రతి ఒక్కరూ మరియమ్మ జెండా మాదిరిగా వారి జీవితంలో ఎత్తుకు ఎద గాలి. ఆరోగ్య, సుఖసంతోషంగా జీవనం సాగించా లని ఆశీర్వదించారు. ఫాదర్లు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ముందు జాగ్రత్తగా కౌల్‌బజార్ పోలీ సులు భద్రత ఏర్పాటు చేశారు.


మరియమ్మ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు


క్రిస్టియన్ మతగురువులను పుష్పాలు వేసి స్వాగతం పలుకుతున్న భక్తులు

కోరమంగల.. వంకరటింకర

గాడితప్పిన విస్తరణ పనులు


కోరమంగల రాజకాలువ ఆధునికీకరణ కొన్ని ప్రాంతాలకే పరిమితం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : లండన్, న్యూయార్క్ నగరాల తరహాలో బెంగళూరులోని కాలువలను ఆధు నికీకరించాలనే ఆలోచనకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతు న్నాయి. వాననీటి ప్రవాహానికి ప్రత్యేకించిన కోరమంగల రాజకాలు వను అభివృద్ధి చేసేందుకు గ్రేటర్ విజన్-20 పథకం అసంపూర్తిగా కొట్టుమిట్టాడుతోంది. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ఏర్ప డినా అడుగు ముందుకు పడలేదు. ప్రభుత్వాలు మారుతున్నా పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానంతో 'కోరమంగల' పథకాన్ని ప్రారంభించారు. కాలువ ఒడ్డును పర్యాటక విడిదిగా మార్చాలనేది సంకల్పం. ఇందులోకి మురుగునీరు ప్రవహించకుండా శుద్ధీకరణ పనులు చేపడతారు. ఇందులో నిరంతరం ప్రవాహం ఉండేలా 120 ఎంఎల్‌డీ పరిమాణంలో శుద్ధీకరించిన నీరు ప్రవహించేలా చేయా లనేది ప్రణాళికలో ఓ భాగం. ప్రస్తుతానికి పది ఎంఎల్‌డీ నీటినే విడుదల చేస్తున్నట్లు పాలికె అధికారులు ధ్రువీకరించారు. ఈ పథ కాన్ని 2018లో ముఖ్యమంత్రిగా పనిచేసిన యడియూ రప్ప పథకానికి శంకుస్థాపన చేశారు. శాంతినగర ప్రయాణ ప్రాంగణ సమీపంలో ప్రాథమిక పనులు ఘనం గానే మొదలుపెట్టారు. సిటీ మార్కెట్ నుంచి వంకర టింకరగా బెళ్లందూరు వరకు 92 కిలోమీటర్ల పొడవునా సాగే 'కోరమంగల కాలువ' కోసం రూ.250 కోట్లు కేటా యించారు. అప్ప అవధిలో యంత్రాంగం జోరుగా స్పందించింది. ఆయన దిగిపోగానే అరకొర నిర్మాణాలన్నీ దిగాలుగా మిగిలిపోయాయి. ఇపుడు ఒక్క అడుగూ ముందుకు పడటం లేదు. శాంతినగర ప్రయాణ ప్రాంగణం నుంచి 50 కిలోమీటర్ల పరిధి వరకు కాలువ గట్ల బలోపేతం, ఒడ్డున ఆసనాల ఏర్పాటు, మొక్కల పెంపకం చేపట్టి వదిలేశారు. అక్కడక్కడ విద్యుత్తు దీపా లను అమర్చారు. పర్యాటక కేంద్రంగా విరాజిల్లాల్సిన పథకాన్ని కాంగ్రెస్ సర్కారు ముందుకు నడపడం ఓ కలగానే మిగి లిపోతుందా? నగరాభివృద్ధి విస్తృత అవసరాలను గుర్తించి కొలిక్కి తెస్తుందా? అనేది తేలాల్సిన అంశం.


నీటి మధ్యలో పూల మొక్కల పెంపకం


శాంతినగర బస్టాండు ముంగిట సాగిన ఆధునికీకరణ


లోతట్టు ప్రాంతాలకు చేరువలో కాలువ దుస్థితి ఇలా

వెండితెరపైకి మహామార్గం!

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాయఫిలింస్ పతాకంపై మంజునాథ్ టి.ఆర్ నిర్మిస్తున్న 'ఎన్‌హెచ్66' చిత్రం తెరకెక్కిస్తున్నారు. ఈ క్రమంలో కథానాయిక శృతిహ రిహరన్ ఫస్ట్‌లుక్‌ను ఇటీవల విడుదల చేశారు. ఆమెతో పాటు ప్రమోద్ శెట్టి, రాజేశ్ నటరంగ తదితరులు ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు. ఇది వాహన సంచార కథ. మంగ ళూరు నుంచి ముంబయి మార్గంలో జరిగిన సంఘటనల ఆధారంగా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రమోద్‌శెట్టి డ్రైవర్‌గా నటిస్తుండగా, శృతి హరిహరన్ ప్రయాణికురాలిగా నటిస్తు న్నారు. చిత్రీకరణ చివరి దశకు వచ్చిందని త్వరలో విడుదల చేయనున్నట్లు నిర్మాత మంజునాథ్ తెలిపారు.


శృతి హరిహరన్

జాంబిరెడ్డి 2 టీజర్ విడుదల

హనుమాన్, మిరాయ్ చిత్రాల్లో నటించి గుర్తింపు పొందిన హీరో తేజ సజ్జా నటిస్తున్న 'జాంబిరెడ్డి2 ఎన్ఎక్స్‌టీ ఎల్‌వీఎల్- డెడ్ ఆర్ అలైవ్' చిత్రం టీజర్ విడుదల చేశారు. ప్రముఖ హీరో ఉపేంద్ర, బాలీవుడ్ నటి శనాయాకపూర్ ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరి జ్ఞానంతో దృశ్యాలను చిత్రీకరించారు. తేజసజ్జా కారుపై నటించిన దృశ్యాలను విడుదల చేసినట్లు దర్శకుడు సుపర్ణ ఎస్.వర్మ తెలిపారు. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, జపాన్, నేపాల్ భాషల్లో విడుదల చేయనున్నారు.

ఆసక్తిగా హీరో తేజ సజ్జా



జోరుగా రోలెక్స్ చిత్రీకరణ


కోమల్‌కుమార్, సోనాల్ మొంతెరో, వినోద్ ప్రభాకర్

కోమల్‌కుమార్, సోనాల్ మొంతెరో, వినోద్ ప్రభాకర్ నటి స్తున్న 'రోలెక్స్' సినిమా చిత్రీక రణ జోరుగా సాగుతోంది. విభిన్న కథా చిత్రమని దర్శకుడు శ్రీనివాస్ మండ్య తెలిపారు. ఇది హాస్యభరితమైన చిత్రమని అన్నివర్గాలను ఆకట్టుకుంటుం దని తెలియజేశారు. అచ్యుత్ కుమార్, అరుణా బాలరాజ్, నవీన్‌పడిల్, రాణా తదితరులు ఇందులో నటిస్తున్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిత సొంతం


జిల్లా బాధ్యమంత్రి రఘుమూర్తిని సత్కరించిన దృశ్యం

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చది వితే ఉత్తమ భవిష్య త్తును నిర్మించుకోవచ్చని జిల్లా బాధ్యమంత్రి టి. రఘుమూర్తి పేర్కొ న్నారు. ఆదివారం ఇక్కడ వాల్మీకి సామా జిక వర్గం విద్యార్థుల ప్రతిభా పురస్కార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గిరిజన వర్గాల విద్యార్థులకు విద్య మాత్రమే ఉత్తమ బాట వేస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. నిరంతర పరిశ్రమ, పట్టుదల, సహనం ఉన్నత స్థానాలను చేరుకో వడానికి మెట్లుగా పనిచేస్తాయన్నారు. తాను రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నిష్ఠతో పనిచేసినందుకు మంత్రి పదవి లభించిందన్నారు. ఇది మన సామాజిక వర్గానికి ఇచ్చిన గుర్తింపన్నారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీరేంద్ర ప్రారంభించారు. రాజనహళ్లి వాల్మీకి గురుపీఠాధిపతి ప్రసన్నానంద పురి స్వామి, విశ్రాంత జిల్లా పాలనాధికారి శ్రీరంగయ్య, విశ్రాంత ప్రిన్సిపల్ డా. ఈశ్వరప్ప, నగరసభ మాజీ అధ్యక్షుడు కాంతరాజు, మంజునాథ్, మదకరి నాయక విద్యా సంస్థ అధ్యక్షుడు సందీప్ పాల్గొన్నారు.

రాజకీయ దురుద్దేశంతోనే నాగేంద్రపై ఆరోపణలు


కుకునూరులో ముస్లింల సామూహిక వివాహ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి యతీంద్ర

గంగావతి,న్యూస్‌టుడే: రాజకీయ దురుద్దేశంతో భాజపా నేతలు మాజీ మంత్రి నాగేంద్రపై బురద చల్లుతున్నారని రాష్ట్ర నగరా భివృద్ధి శాఖ మంత్రి యతీంద్ర సిద్ధరామయ్య పేర్కొన్నారు. కొప్పళ జిల్లా కుకునూరులో ముస్లింల సామూహిక వివాహాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. బి.నాగేంద్రపై ఉన్న ఆరో పణల్లో ఎలాంటి సాక్ష్యాధారాలు లేవన్నారు. ఎస్ఐటీ దర్యాప్తులో సైతం ఆరోపణలు నిజమని తేలలేదన్నారు. అయినప్పటికీ నైతిక బాధ్యత వహిస్తూ ఆయన రాజీనామా చేశారన్నారు. రాజీనామా చేసినా రాయ చూరు నుంచి బళ్లారికి పాదయాత్ర చేస్తామని భాజపా ప్రకటించడంలో అర్థం లేదన్నారు. ప్రచారం కోసమే పాదయాత్ర చేపట్టనున్నారన్నారు. కొప్పళ నగరాభివృద్ధి మండలిలో జరిగిన అవినీతి తన దృష్టికి వచ్చింద న్నారు. దర్యాప్తు జరిపించి నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

గృహలక్ష్మికి మూడేళ్లు పూర్తి

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: గృహలక్ష్మి పథకం ప్రారంభించి ఆగస్టు 30నాటికి మూడేళ్లు పూర్తి కావడంతో చారిత్రక చిత్రదుర్గం రంగ య్యన బాగిలు పట్టణ ప్రవేశ ద్వారాన్ని గులాబీ రంగు విద్యుత్తు దీపాలతో అలంకరించినట్లు జిల్లా గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్య క్షుడు ఆర్. శివణ్ణ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన రంగయ్యన బాగిలు ప్రవేశ ద్వారం వద్ద విలేకరులతో మాట్లాడారు. చిత్ర దుర్గం పట్టణంలో సుమారు నాలుగు శతాబ్దాల కిందట విజయనగర సామంత రాజులు నాయక పాళెగాళ్ల కాలంలో నిర్మించిన రంగయ్యన బాగిలు ప్రవేశ ద్వారం పట్టణంలోకి ప్రవేశించడా నికి ప్రధాన ముఖ ద్వారమన్నారు. దీనికి మహి ళల సాంకేతిక గుర్తు అయిన గులాబీ రంగు విద్యుత్తు దీపాలతో అలంకరించి జిల్లాలో సంబ రాలు జరుపుకొంటున్నట్లు తెలిపారు. ఇంటి యజమానికి రూ. 2 వేలు అందించే ఈ పథ కంతో మహిళకు ఆర్థిక శక్తి లభించిందన్నారు.

బెంగళూరు విపణిలోకి మహీంద్ర బీఈ 6 స్పోర్టెక్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మహీంద్ర సంస్థ ప్రజాదరణ పొందిన ఎలక్ట్రిక్ ఎస్‌వీయూ బీఈ-6 వాహన శ్రేణిలో బీఈ-6 స్పోర్టెక్ వాహనాన్ని బెంగళూరు విపణిలోకి విడుదల చేసింది. వినియోగదారుల అభిరుచు లకు అనుగుణంగా రూ. 11.45 లక్షల నుంచి బెంగళూరులో ధరలు ప్రారంభమవుతాయని సంస్థ యాజమాన్య ప్రతినిధి కిరణ్ మనేలి తెలిపారు. రూస్సో స్యాటిన్, రూబి వెల్వెట్, గ్రాఫైట్ స్టార్మ్, ఆరెంజ్ స్యాటిన్ వర్ణాల్లో అందుబాటులోకి వస్తున్న ఈ కారులో కృత్రిమ మేధస్సు ఏజెంట్లు, వందకు పైగా ప్రముఖ పనులు చేసే 48 యాప్‌లకు ఉపకరిచను న్నట్లు ఆయన వివరించారు.

హంపీ స్మారకాలకు గులాబీ రంగుల వెలుగులు


మెరిసిపోతున్న హంపీ స్మారకాలు


విద్యుద్దీపాల వెలుగులో హంపీ విజయవిఠల ఆలయం

హొసపేటె, న్యూస్‌టుడే: మహిళల బ్యాంక్ ఖాతాలకు రూ.2వేల నగదు జమ చేసే ప్రభుత్వ గ్యారంటీ పథకాల్లో ఒకటైన గృహ లక్ష్మికి మూడేళ్లు నిండిన నేపథ్యంలో సమా చార, పౌరసంబంధాల శాఖ, హంపీ అభివృద్ధి ప్రాధికార ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రముఖ స్మారకాలను గులాబీ రంగుల విద్యుద్దీపా లతో అలంకరించే కార్యక్రమం ఆది వారం సాయంత్రం హంపీలో జరిగింది. హంపీ ఏకశిలా రథం, సప్తస్వరాలొ లికించే విజయవిఠల ఆలయాలను గులాబీ రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 10 వరకూ మాత్రమే ఈ కార్యక్రమం కొనసాగింది. రంగుల విద్యుద్దీపాల అలంకరణతో స్మారకాలు శోభాయమానంగా కనిపించాయి.

కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ సభ్యుల ఎంపిక


కన్యకాపరమేశ్వరీ ఆలయ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న దేవాలయ ట్రస్టీలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బెంగళూరు రోడ్డు పండ్ల మార్కెట్ వద్ద కన్య కాపరమేశ్వరీ ఆలయ అభి వృద్ధి కమిటీ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ ట్రస్టీ గాదెం గోపాలకృష్ణ తెలిపారు. వీరి అధికార అవధి 2026 నుంచి 2029 వరకు ఉంటుందన్నారు. ఆలయ అభివృ ద్ధికి సమష్టిగా కృషి చేస్తామన్నారు. జి.గోపాల కృష్ణ, అశ్వర్థనారాయణ శెట్టి, జయంతి కిషోర్, నామారమేష్, సత్రాల రమేష్, ప్రహ్లాద, బైరాపుర నారాయణ శెట్టి, నాగేంద్రప్రసాద్, మురళీకృష్ణ, రామచంద్ర, సత్యనారాయణ, వెంకటేశ్, రమేష్ కుమార్, సురేష్‌బాబు, జయరామశెట్టి, వెంకటేశ్, బద్రినారాయణ, సుబ్రమణ్యం, పాపయ్యశెట్టి, చెల్లూరుకవిత, రమాదేవి, జయలక్ష్మీ, సౌమ్య ఇల్లూరు సురేష్ తదితర 25 మందిని సభ్యు లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. నూతన సభ్యులకు ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ట్రస్టీలు, భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీనివాస కల్యాణ నృత్యరూపకం


కళాకారులకు జ్ఞాపికలు అందజేస్తున్న మఠం వ్యవస్థాపకులు ప్రసన్నాచార్, కణేకల్లు శ్రీధర్, గురురాజ్‌ఆచార్


బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి పంచరాత్రో త్సవాల్లో భాగంగా ఆదివారం సత్యనారాయణ పేట రాఘవేంద్ర ప్రవచన మందిరంలో తుంగా గంగా సాంస్కృతిక కళాట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రావణ సాంస్కృతిక సాయంకాలం' అనే కార్యక్రమంలో శ్రీనివాస కల్యాణం నృత్య రూపకం భక్తులను విశేషంగా ఆకట్టు కుంది. రాఘవేంద్రస్వామి భక్తిగీతాలకు, భరత నాట్యం, కూచిపూడి నృత్యాలు, సంగీతాలాపన, కోలాటం, ఏకపాత్రాభినయ ప్రదర్శనలు భక్తు లను తన్మయ పరిచాయి. ట్రస్ట్ పదాధికారులచే ప్రముఖులు ప్రసన్నాచార్, గురురాజ్ ఆచార్, సిరుగుప్ప కృష్ణాచార్, కణేకల్లు శ్రీధర్, నృత్యగు రువు శ్రీజా తదితరులను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, కళాకా రులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేల అభివృద్ధిలో స్థానికులకు ప్రాధాన్యం


విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: రైల్వేల్లో అభి వృద్ధి పను ల్లో వేగం పెంచడానికి స్థానిక భాషల వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ అభిప్రాయప డ్డారు. ఆదివారం ఆయన జిల్లాలో పర్యటించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. మంగ ళూరు ప్రాంతంలోని రైల్వేల అభివృద్ధికి పలు సమస్యలు కారణమన్నారు. అక్కడ దక్షిణ రైల్వే జోన్, నైరుతి రైల్వే జోన్, కొంకణ్ రైల్వేలు పని చేయడంతో వాటి మధ్య సామరస్యం కొరతతో రైల్వే శాఖ ఆశించిన లక్ష్యాలను సాధించలేద న్నారు. ఉన్నత స్థాయి అధికారులతో రోజుల తరబడి చర్చలు జరిపి, మైసూరుకు బదిలీ చేయడానికి కృషి చేశామన్నారు. మంగళూరు బదిలీపై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించడం తగదన్నారు. మంత్రి నాగేంద్ర పదవికి రాజీ నామా చేసిన విషయాన్ని గురించి మాట్లా డుతూ అది ఆయనకు అనివార్యమైందన్నారు. ఎంపీ గోవిందకారజోళ, జిల్లా అధ్యక్షుడు కుమా రస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై ప్రశ్నించే నైతికత 'గాలి'కి లేదు


టపాల గణేష్

బళ్లారి : ప్రజల సొమ్మును లూటీ చేసి, అటవీ సంపదను నాశనం చేసి జైలు శిక్ష అనుభవించి..బెయిల్‌పై ఉన్న 'గను'డు గాలి జనార్దన్ రెడ్డి మరొకరిని విమర్శిం చడం, దెయ్యాలు వేదాలు చదివినట్లుగా ఉందని గనుల లీజుదారుడు, అక్రమ గను లపై పోరాటం చేస్తున్న టపాల గణేష్ తీవ్రంగా ఆరోపించారు. ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉన్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమ గనుల కేసుల్లో మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డిని హైదరా బాద్ సీబీఐ విశేష న్యాయస్థానం దోషిగా నిర్ధారిం చింది. చట్టం ముందు నేరస్థుడిగా నిరూపితుడైన వ్యక్తికి బహిరంగ వేదిక ముందు గాని.. మీడియా ముందు గాని మాట్లాడే నైతిక హక్కు ఉండదు. చట్టం ముందు నేరస్థు డిగా నిరూపితుడైన వ్యక్తికి బహిరంగ వేదిక ముందు మాట్లాడే నైతిక హక్కు ఉండదు. కోర్టులో శిక్ష పడిన తర్వాత...శిక్ష తగ్గించాలని వేడుకున్నారు. జైలు జీవితం గడిపారు..అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు. తీర్పు వెలువడిన తర్వాత కూడా, ప్రజల డబ్బును దోచుకుని అడవులను, సహజ వనరులను ధ్వంసం చేసిన వారిని రాజకీయ పార్టీలు రక్షించడం, వారి కోసం పత్రిక సమావే శాలు నిర్వహించడం, ప్రజాస్వామ్యానికి గొప్ప అవమానం అని టపాల గణేష్ ఆరోపించారు.

వలలో చిక్కి ఎలుగుబంటి మృతి


ఎలుగుబంటి కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

హొసపేటె, న్యూస్‌టుడే: వేటగాళ్లు వేసిన వలలో చిక్కుకొని ఎలుగుబంటి మృతి చెందిన ఘటన హొసపేటె తాలూకా తాళెబసాపుర అటవీ ప్రాంతంలో వెలుగు చూసింది. అడవి పంది, జింకలు, కుందేళ్లను పట్టుకోవటానికి వేట గాళ్లు వేసిన వలలో ఎలుగు చిక్కుకుంది. స్థాని కులు గమనించి అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఎలుగును వల నుంచి విడిపించి, కమలాపుర జూకు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందిందని ఘటనా స్థలాన్ని పరిశీలించిన అట వీశాఖ అధికారులు తెలిపారు. వల గొంతుకు బిగించడంతో ఊపిరాడక మృతిచెందినట్లు వెల్ల డించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని, వేట గాళ్ల కోసం గాలిస్తున్నారు.


సాంస్కృతిక సౌరభ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ తదితరులు


బయలాట కళాకారుల ప్రదర్శన


సామూహిక నృత్య ప్రదర్శనలో కళాకారులు

అద్భుతం.. సాంస్కృతిక సంబరం

బళ్లారి, న్యూస్‌టుడే: రాబోయే తరాలకు కన్నడ సంస్కృతి, చరిత్ర, గ్రామీణ స్థాయి కళలు, కళాకా రులను పరిచయం చేయడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని తహసీల్దార్ గోసియా బేగం పేర్కొ న్నారు. శనివారం రాత్రి పట్టణంలోని నేతాజీ నగ రంలో రంగ మందిరంలో నిర్వహించిన సాంస్కృ తిక సౌరభ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లా డారు. కన్నడ భాష, సంస్కృతి చాలా గొప్పవి, ప్రాచీనమైనవి, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమా లకు తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పెద్ద సంఖ్యలో రావాలన్నారు. నృత్య కళాకారుడు జిలానీ బాషా మాట్లాడుతూ కన్నడ సాంస్కృతిక శాఖ జిల్లాలోని కళాకారులను నిరంతరం ప్రోత్స హిస్తోందన్నారు. చిగురు, యువ సౌరభ వంటి వేదికల ద్వారా యువ ప్రతిభావంతులకు సీని యర్ కళాకారులకు వారి కళను ప్రదర్శించడానికి మంచి అవకాశం కల్పించారన్నారు. కళలను పరి రక్షించడానికి అభివృద్ధి చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. బళ్లారికి చెందిన పునీత్ వీణా వాదనం, తోరణగ ల్లుకు చెందిన కొట్రేష్ బృందంచే మధుర గానం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బళ్లారికి చెందిన నృత్య కళాకారుడు జిలానీ బాషా బృందంచే సామూహిక నృత్యం, హులుగప్ప బృందంచే జానపద గేయాల విశేషంగా నిలిచాయి. బళ్లారికి చెందిన రవీంద్ర మల్లయ్య హిరేమఠ్ ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, తదితర కళాకారులు ప్రదర్శన విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో కళాకారులు, ప్రముఖులు కన్నడ సాంస్కృతిక శాఖాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


జానపద నృత్యం అదరహో..


డోళ్లుకుణిత వాద్యకారుల ప్రదర్శన


రామాయణ ఘట్టంలో కళాకారుల ప్రదర్శన

బళ్ళారి
• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ


తొట్టెల ఉత్సవంలో మహిళలు

భక్తిపూర్వకంగా జిహ్నేశ్వర జయంతి

రాయచూరు, న్యూస్‌టుడే: స్థానిక తిమ్మాపూర పేటలోని దత్తాత్రేయ మందిరం ఆవరణలో జిహ్నేశ్వర జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహానికి రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన, మహా మంగళహారతిని పట్టారు. స్వకుళ సాలి సమాజం మహిళా మండలి సభ్యులు జిహ్నేశ్వరుడికి తొట్టెల ఉత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వర్గం ప్రముఖులు చంద్రశేఖర్ కిలకలె, లక్ష్మణ్ పాంద్రే, జగన్నాధ్ జిందె, రవి క్షీరసాగర్, ఉదయకుమార్, మహిళా నేకారుల ఒక్కూట ప్రతినిధులు పుష్పావతి, జయశ్రీ పాల్గొన్నారు.

మంత్రి యతీంద్ర సిద్ధరామయ్యకు ఘన స్వాగతం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లా సండూరు తాలూకా తోరణగల్లు విమానాశ్రయంలో మంత్రి యతీంద్ర సిద్ధరామయ్యను బళ్లారి కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బెంగళూరు నుంచి కలబురగి వైపు హెలికాప్టర్‌లో వెళ్తున్న మంత్రి యతీంద్ర సిద్ధరామయ్య కొద్ది సేపు జిందాల్ విమానాశ్రయంలో ఆగారు. లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, మేయర్ పూజారి గాదెప్ప, డీసీసీ కార్యదర్శి అధ్యక్షుడు భోయపాటి విష్ణువర్ధన్, బుడా అధ్యక్షుడు జె.ఎస్.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.ఎల్.స్వామి, వివేక్, కుబేర, నగర పాలికె కమిషనర్ మంజునాథ స్వాగతం పలికారు.


మంత్రి యతీంద్ర సిద్ధరామయ్యను స్వాగతం పలికిన లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారాం తదితరులు

అపూర్వ కలయిక.. జ్ఞాపకాల వీచిక

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణంలోని చిత్తవాడ్గీలో ఉన్న ప్రభుత్వ పీయూ కళాశాల 2014-15 ద్వితీయ పీయూసీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, గురువందనా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పీయూ విద్యాశాఖ అధికారి నాగరాజ్ హవాల్దార్ మాట్లాడుతూ.. జీవితంలో స్నేహానికి విలువ ఇచ్చేవారు తప్పకుండా అన్నింటిలోనూ విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదురవుతాయి, వాటిని నవ్వుతూ స్వీకరించి, ధైర్యంగా ఎదురించాలని పిలుపునిచ్చారు. జీవితాన్ని సులువుగా స్వీకరించే మనోభావం ఉన్నవారు ఒత్తిళ్ల నుంచి దూరంగా ఉండగలరని తేల్చిచెప్పారు. విజయనగర జిల్లా విద్యారంగంలో అభివృద్ధి చెందాలంటే యువకులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ప్రముఖులు హనుమంతప్ప, జహీరుద్దీన్, పురుషోత్తమ, సికందర్, రమాదేవి, సురేశ్ చవాణ్, నాగరాజ్ తదితరులు పాల్గొని విద్యార్థి జీవితాన్ని నెమరువేసుకున్నారు.


గురువందన కార్యక్రమంలో పాల్గొన్న చిత్తవాడ్గీ పీయూ కళాశాల పూర్వ విద్యార్థులు

కార్మికులు లేక..
➤ బళ్లారి నగర పాలికెలో వాహనాల కొరత
➤ నగరంలో పేరుకుపోతున్న వ్యర్థాలు

పారిశుద్ధ్యం పడక


కౌల్‌బజార్ రాజ కాలువలో వ్యర్థాలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికెలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పౌరకార్మికుల లేకపోవడం.. ఇంటింటి ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సేకరించే వాహనాలు సరిపడే విధంగా లేకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయి నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని పలు వార్డుల్లో సకాలంలో చెత్త సేకరణ జరగకపోవడంతో రోడ్లు పక్కన, కాలనీల్లో భారీగా పోగవుతున్నాయి.

700 మందికి ఒక్కరే..

నగర పాలికె రోజు రోజుకీ విస్తరిస్తోంది. జనాభా 6 లక్షలకు పైగా చేరింది. నిత్యం బళ్లారి నగరానికి వచ్చే పోయే వారి సంఖ్య 50 వేల మంది ఉంటున్నారు. నగర పాలికెలో 39 వార్డులకుగాను మొత్తం 594 మంది పౌరకార్మికులు ఉండగా వారిలో 435 మంది క్రమబద్ధీకరణ పౌరకార్మికులు ఉండగా, మిగిలిన వారు తాత్కాలిక కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం జనాభాకు ప్రతి 700 మందికి ఓ పౌరకార్మికుడు చొప్పున మొత్తం 850 మంది పౌరకార్మికులు ఉండాలి. 256 మంది వరకు కొరత ఏర్పడింది.


ఓ కాలనీలోని మురుగు కాలువలో పడేసిన వ్యర్థాలు

నిత్యం నగర పాలికెలో 200 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. 1.50 లక్షల ఇళ్లు ఉన్నాయి. ఇంటింటికి వెళ్లి వ్యర్థాలు సేకరణకు 200 వాహనాలు కావాల్సి ఉండగా, ప్రస్తుతం 130 వాహనాలు ఉన్నాయి. 70 వాహనాలు తక్కువగా ఉన్నాయి. ఇంటింటికీ సేకరించిన చెత్తను నగర శివారు ప్రాంతమైన వేణివీరపురం వద్ద ఉన్న డంపింగ్ యార్డుకు తరలించాలంటే మొత్తం 25 లారీలకుగాను 12 లారీలు మాత్రమే ఉన్నాయి. ట్రాక్టర్లు ఇతర వాహనాలు కొరత ఉంది.

ఖాళీ స్థలాలు, రోడ్లపైనే పడేస్తున్నారు

పౌరకార్మికులు, సరిపడే వాహనాలు లేకపోవడంతో ప్రజలు తమ ఇళ్లలోని వ్యర్థాలను ఖాళీ స్థలాలు, రోడ్ల పక్కన వేస్తున్నారు. రోజులు తరబడి చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వర్షాకాలంలో ఈ వ్యర్థాలతో దోమలు, ఈగల పెరిగి డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణ అస్తవ్యస్తం



బళ్లారి నగర పాలికెలోని అనేక ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి బడ్జెట్ సమావేశం ముందు నిర్వహించే సమావేశంలో రెండేళ్లుగా చర్చించి వినతి పత్రం అందజేశాం. అనంతరం మేయర్, కమిషనర్ స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, డీసీ నుంచి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లారు కానీ ఇంకా ఫలితం లేదు. ప్రభుత్వం, డీసీపై వారి నుంచి సరైన స్పందన రావడం లేదు.
- ఆర్.వెంకటరెడ్డి, సామాజిక కార్యకర్త

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



బళ్లారి నగరం రోజు రోజుకూ విస్తరిస్తోంది. జనాభా పెరుగుతుంది. పాలికెమికంగా అభివృద్ధి చెందుతుంది. నగర పాలికె అధికారులు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, అదనపు కార్మికులను నియమించడం, చెత్త సేకరణ వాహనాలను సమకూర్చడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.
- విరూపాక్షి, సామాజిక కార్యకర్త

పంటనష్టంపై సమగ్ర సర్వేకు డిమాండ్

మాన్వి, న్యూస్‌టుడే: జిల్లాలోని మాన్వి, సిరివార తాలూకాలను కరవు పీడిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించాలని, అవసరమైతే మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికా భవనంలో ఆయన జనతాదళ్ మాన్వి, సిరివార తాలూకాల అధ్యక్షులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 3 నెలల క్రితం వచ్చిన వర్షం ఆధారంగా రైతులు మెట్ట పంటలు సాగు చేశారు. తర్వాత వర్షాలు లేక పంటలు ఎండిపోవటం, పత్తి దిగుబడి తగ్గిపోయింది. విత్తనాలు విత్తిన శాతం ఆధారంగా తాలూకాలను కరవు పీడిత ప్రాంతాల జాబితా నుంచి తొలగించటం సరికాదన్నారు. చెక్‌డ్యాములు నిర్మాణంలో చూపిన శ్రద్ధను ఎత్తిపోతలపై ఎందుకు చూపలేదని నిలదీశారు. నాయకులు మల్లికార్జునపాటిల్ బల్లటగి, ఈరణ్ణ మర్లట్టి, శరణప్పగౌడ మద్లాపూర్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి షటిల్ పోటీల్లో మెరిసిన అనన్య, హాసిని

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో రాయచూరులో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి 14 ఏళ్లలోపు బాలికల షటిల్ బాడ్మింటన్ పోటీల్లో సింధనూరు మస్కి మార్గంలోని విద్యా పబ్లిక్ స్కూలు.. హైస్కూలు విద్యార్థినులు అనన్య, హాసిని సత్తా చాటారు. జూన్ నెలలో తాలూకా స్థాయి విజేతలైన వీరిద్దరూ జిల్లాస్థాయిలో ఆదివారం తమ ప్రతిభను కనబర్చారు. వరుసగా సింగిల్స్, డబుల్స్‌లోనూ ప్రథమస్థానాన్ని చేజిక్కించుకున్నారు. తొలుత డబుల్స్ పోటీలో హాసినితో కలసి విజేతగా నిలిచిన అనన్య ఆపై సింగిల్స్‌కు సిద్ధమైంది. అందులోనూ ప్రథమస్థానం కైవసం చేసుకోవడం ద్వారా ఇద్దరూ సింధనూరు కీర్తిని చాటారు. దీంతో సెప్టెంబరులో కలబురగిలో జరిగే విభాగస్థాయి పోటీలకు అర్హత పొందారు. తమ విద్యార్థుల ఘనతకు విద్యా స్కూలు యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. సంస్థ పాలనాధికారి వై.నరేంద్రనాథ్, ముఖ్య గురువు లక్ష్మీ సతీష్ విజేత విద్యార్థినులను అభినందించారు.


రాయచూరు వేదికగా షటిల్ ఆడుతున్న సింధనూరు అనన్య, హాసిని

హొక్రాణిలో సాంఘిక సంక్షేమ ఆయోగం సభ్యులు

మాన్వి, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఆయోగం బృందం హొక్రాణి గ్రామంలో పర్యటించింది. మృతురాలు అశ్విని కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. సాంఘిక సంక్షేమ బుడకట్టు ఆయోగం అధ్యక్షుడు డాక్టర్ మూర్తి ఎల్, అంబేడ్కర్ అభివృద్ధి మండళి నిగమం అధ్యక్షుడు నరేంద్రస్వామిల ఆధ్వర్యంలోని బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. నిందితులకు కఠిణ శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు. జిల్లాలో జరిగిన వరుస దళిత హత్యల గురించి వివరించి వినతిపత్రం అందించారు. సభ్యులు సునీల్ ఎం ఉక్కలి, ఎన్.దివాకర్, గీతా, డాక్టర్ హెచ్.ఎస్.శివరాము బృందంలో ఉన్నారు. ఎస్పీ అరుణాంగ్షుగిరి ఇతర అధికారులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న దళిత సంఘాల సంచాలకులు

ఘనంగా నులి చంద్రయ్య జయంతి


రంగమందిరంలో ఏర్పాటు చేసిన నులి చంద్రయ్య జయంతిలో చిత్రపటానికి పూలమాల వేసిన మేయర్ తదితరులు


నులి చంద్రయ్య చిత్రపటం ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

బళ్లారి, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికవేత్త నులి చంద్రయ్య ప్రపంచానికి కాయక ప్రాముఖ్యతను బోధించారు. ఆయన గురు, లింగ, జంగం సూత్రాలను ప్రపంచానికి పరిచయం చేసి, తన మాటను నిలబెట్టుకున్న గొప్ప వక్త. బసవణ్ణ నూతన ఆలోచనలు, ధార్మిక భావాలకు ఆకర్షితులై ఆయన తన స్వస్థలమైన శివనాగి నుంచి కళ్యాణకు వచ్చి గడ్డితో తాళ్లు వేసే వృత్తి ద్వారా పనిలోని గౌరవాన్ని బోధించారని మేయర్ పూజారి గాదెప్ప తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా డా.జోళదరాశి దొడ్డన గౌడ రంగమందిరంలో ఏర్పాటు చేసిన నులి చంద్రయ్య జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 12వ శతాబ్దపు శరణ సంప్రదాయంలో నులి చంద్రయ్య రచించిన పద్యాలు, నేటి సమాజానికి దారి దీపంగా నిలుస్తున్నాయన్నారు. జిల్లా హామీ పథకాల అమలు ప్రాధికారి అధ్యక్షుడు చిదానందప్ప మాట్లాడారు. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కన్నడ విభాగం అధ్యక్షుడు శివరామ ప్రత్యేక ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో బళ్లారికి చెందిన ఉమేష్ బృందం వచన సంగీత కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో అధికారి నాగరాజు, స్థాయి సమితి అధ్యక్షుడు కుబేర, వివేక్ పాల్గొన్నారు.

సంస్కృతి, కళలను భావితరాలకు అందిద్దాం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: మన సంస్కృతి, కళలను భావితరాల వారికి వారసత్వంగా అందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని తహసీల్దార్ గౌసియా బేగం పేర్కొన్నారు. జిల్లా పరిపాలన, జిల్లా పంచాయతీ, కన్నడ సంస్కృతి శాఖ సంయుక్తంగా పట్టణంలోని నేతాజీ వ్యాయామశాల ఆవరణలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక సౌరభ కార్యక్రమాన్ని అధికారులు, కళాకారులతో కలిసి ప్రారంభించి ఆమె మాట్లాడారు. కన్నడ భాష, సంస్కృతి, కళలు అత్యంత సంపన్నమైనవి, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి వచ్చి వీక్షించాలన్నారు. ఈ సందర్భంగా కళాకారులు వీణావాదన, సుగమ సంగీత, సామూహిక నృత్యాలు, జానపద గేయాలు, బయలాట, తాషరండోల్, పగటి వేషధారణ, నందిధ్వజ తదితర కళల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కన్నడ సాంస్కృతిక శాఖ నిర్దేశకుడు బి.నాగరాజ, కళాకారులు జిలానిబాషా, సునీత, కురువళ్లి తిమ్మయ్య, హులగప్ప, రవీంద్ర మల్లయ్య హిరేమఠ్, నాగరాజ్ పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ గౌసియా బేగం


నాటకంలో కళాకారుల ప్రదర్శన

కరవు ప్రాంతంగా ప్రకటించకపోతే ఉద్యమిస్తాం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్రభుత్వం సిరుగుప్ప తాలూకాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి.. లేకపోతే సెప్టెంబరు 4న పెద్దఎత్తున రైతు ఉద్యమం చేపడతామని రైతు సంఘం హసిరు సేన అధ్యక్షుడు ఆర్.మాధవరెడ్డి హెచ్చరించారు. ఆయన ఆదివారం పట్టణంలోని తుంగభద్ర రిక్రియేషన్ క్లబ్‌లో కల్యాణ కర్ణాటక ప్రాంత అభివృద్ధి సమితి తాలూకా అధ్యక్షుడు ఆర్.సదాశివ, ఇతర సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 195 తాలూకాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, బళ్లారి జిల్లాలో 4 తాలూకాలను ప్రకటించి, సిరుగుప్పను మాత్రం వదిలేసిందన్నారు. ఏ ప్రతిపాదికన సిరుగుప్పను ప్రకటించలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇది తాలూకా రైతులకు తీవ్ర అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. తాలూకాలో 1,49,000 హెక్టార్ల భూమి ఉండగా, 39,000 హెక్టార్ల మెట్ట భూమి, 45,000 హెక్టార్ల నీటిపారుదల భూమి ఉంది, సరైన వర్షాలు లేకపోవడంతో ఇప్పటి వరకు 28,266 హెక్టార్లలో మాత్రమే విత్తనాలు వేశారు. మిగిలిన భూమి సాగు లేకుండా ఖాళీగా ఉంది. తాలూకాలో 86 గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నారు. ఒక్కసారి కురిసిన వర్షాన్ని నమ్ముకుని వరి, పత్తి, సజ్జ, కొర్ర, వేరుసెనగ తదితర పంటలు వేశారు. అవి వర్షాలు లేక, సాగు నీరు అందక ఎండిపోయాయి, వేసిన పంట కొరకు దుక్కి దున్నడం, విత్తనాలు, ఎరువులకు ఎకరా ఒక్కింటికి రూ.20 వేలకు పైగా ఖర్చు పెట్టారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తాలూకాలో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించి కరవు తాలూకాగా ప్రకటిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఇదే అధికారులు ఎందుకు సిరుగుప్పను కరవు ప్రాంతంగా ప్రకటించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తాలూకాను కరవు ప్రాంతంగా ప్రకటించి రైతులకు పంట నష్ట పరిహారం అందించి, బీమా పరిహారం అందించాలని, లేకుంటే సెప్టెంబరు 4న పెద్ద ఎత్తున రైతులతో కలిసి తీవ్ర పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు.


మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి, సదాశివ

నేటి తరానికి వచన సాహిత్యం అవసరం

రాయచూరు, న్యూస్‌టుడే: మెరుగైన జీవితానికి మార్గదర్శనం చేసే వచన సాహిత్యం నేటి సమాజానికి అవసరమని పీఏఎంఈఎస్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు పంపణ్ణ తెలిపారు. జిల్లా శరణ సాహిత్య పరిషత్, కదళి వేదిక సంయుక్తంగా నగరంలోని బసవశ్రీ పాఠశాలలో దత్తి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ముఖ్య అతిథిగా హాజరైన పంపణ్ణ మాట్లాడుతూ.. సమానత, శ్రమ, దాసోహం, సత్యం, మానవతా విలువల ప్రాధాన్యాలను వచన సాహిత్యంలో వివరించారని వెల్లడించారు. ధార్మికతతో ముడిపడిన ఈ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. దానమ్మ, నిర్మలా పాటిల్, విజయలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

కంప్లి, న్యూస్‌టుడే: విధి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, నిధుల దుర్వినియోగం విషయమై కంప్లి తాలూకా మెట్రి గ్రామ హొన్నళ్లి సిద్ధప్పనవర ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేసినట్లు కురుగోడు విద్యాశాఖ అధికారి టి.ఎం.సిద్ధలింగమూర్తి తెలిపారు. ఉపాధ్యాయుడు కంబళి చంద్రప్ప పాఠశాల సిలిండర్, ల్యాప్‌టాప్‌ను సొంతానికి వినియోగించుకోవడం, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వి.ఆర్.మూర్తిని నిధుల దుర్వినియోగం విషయమై సస్పెండ్ చేశామన్నారు.


సింధనూరు: పీడబ్ల్యూడీ క్యాంపులోని రాఘవేంద్ర మఠంలో నవ బృందావనం


సింధనూరు: తుర్విహాళ మఠంలో ఆరాధన వేడుకలో భాగంగా రాయర వేషధారణలో చిన్ని రాఘవేంద్రస్వాములు


గంగావతి: కొప్పళలో రాఘవేంద్రుల బృందావనం అలంకరణ


తేరువీధి రాఘవేంద్రస్వామి బృందావనానికి పుష్పాలంకరణ


సత్యనారాయణ పేట రాఘవరాయుడికి విశేష అలంకరణ


రాయల్‌కాలనీ సంజీవరాయ రాఘవేంద్రుడికి ప్రత్యేక ముస్తాబు


రేడియోపార్కు వ్యాసరాజమఠంలో మెరిసిపోతున్న బృందావనాలు

వేడుకగా రాఘవేంద్రునికి మధ్యారాధన

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా మూడోరోజు మధ్యారాధన పురస్కరించుకుని తేరువీధి రాఘవేంద్రమఠంలో స్వామివారికి విశేష అభిషేకాలు, తదితర పూజలు జరిపారు. పుష్పాలతో అలంకరించారు. సత్యనారాయణ పేట రాఘవేంద్రస్వామి మఠంలో బృందావనానికి క్షీరాభిషేకం నిర్వహించి పుష్పాలు, రజతకవచంతో అలంకరించారు. రేడియో పార్కు వ్యాసరాజమఠం, సిరుగుప్ప రోడ్డు యంత్రోద్ధారక మఠం, రాయల్ కాలని సంజీవరాయ రాఘవేంద్రమఠంలో ఆరాధన వేడుకలు ఘనంగా ఆచరించారు. అన్ని మఠాల్లోనూ భక్తులకు అన్నదానం చేశారు. తేరువీధి రాఘవేంద్ర మఠంలో కళావృక్ష కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు.


బళ్లారి గ్రామీణ : సత్యనారాయణ పేటలో రాఘవేంద్రుడిని దర్శించుకుంటున్న భక్తులు


తేరువీధిలో మఠంలో కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పట్టణ పీడబ్ల్యూడీ క్యాంపులోని నవ బృందావన రాయర మఠం, తుర్విహాళ గ్రామంలోని పురాతన రాయర మఠంలో ఆదివారం గురురాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ అనంతరం నవ బృందావనం పంచామృతాభిషేకం కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సవాల్ని ఘనంగా జరిపారు. తుర్విహాళ మఠంలో వరుసగా రెండు రోజులు జరిగిన రాయర ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. సింధనూరు మఠంలో రాయర ప్రసాద సమర్పణ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సిరుగుప్ప, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి మధ్యారాధనను ఆదివారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామి వారి ఆరాధన ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం మూల బృందావనం, ఆలయంలో నిర్మల్యం, పంచామృత అభిషేకం, స్వామి వారికి తులసి దండలు, పూలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం వివిధ భజన మండళ్ల వారిచే భజనలు, సంకీర్తనలు, పల్లకి సేవా, స్వస్తివాహన, ఉయ్యాల సేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.


సిరుగుప్ప: భజనమండలి వారిచే సంకీర్తనలు ఆలపిస్తున్న మహిళలు


సిరుగుప్ప: అలంకరణలో మూల బృందావనం

గంగావతి, న్యూస్‌టుడే: కొప్పళలో రాఘవేంద్రస్వామి మద్యారాధనను ఆదివారం ఘనంగా ఆచరించారు. ఉదయం సుప్రభాతం, అష్టోత్తర పారాయణం ఆచరించారు. అనంతరం పంచామృత అభిషేకం, నైవేద్యం సమర్పించి బృందావనాన్ని అలంకరించారు. పండితులు భాగవత ప్రవచనం చేశారు. కొప్పళ లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ పాల్గొన్నారు.



కారటగి: అలంకరణలో రాయల బృందావనం కంప్లి: రామసాగరలో రాయల పల్లకీ ఉత్సవం

భక్తిశ్రద్ధలతో పూజలు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి నంజనగూడు రాఘవేంద్ర స్వామి మఠంలో ఆరాధనా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రెండో రోజు మధ్యారాధన భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం పంచామృత అభిషేకం అనంతరం రాయల బృందావనాన్ని పూలతో అలంకరించి పూజలు జరిపారు. సామూహిక భజన, అన్న సంతర్పణ జరిగాయి. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మఠం ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

★ **రామసాగరలో:** కంప్లి తాలూకా రామసాగర గ్రామంలో మహిళా భజనా మండలి సభ్యులు వెంట రాగా గ్రామ వీధుల్లో ఉదయం రాయల పల్లకీ ఉత్సవం జరిగింది. రాఘవేంద్ర స్వామి మఠంలో మధ్యారాధన సందర్భంగా వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మఠం నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు. కంప్లి నంజనగూడు రాఘవేంద్ర స్వామి మఠంలోనూ మధ్యారాధన పూజలు జరిగాయి.


కరపత్రాలను ప్రదర్శిస్తున్న సమితి నిర్వాహకులు

బుద్ధుడి తత్వాలపై అవగాహన

సిరివార(మాన్వి), న్యూస్‌టుడే: పిల్లలకు బుద్ధుడి తత్వాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బుద్ధ ప్రతిష్ఠాన సంచాలకుడు డాక్టర్ షణ్ముఖ తెలిపారు. స్థానిక ఐబీలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 12, 13 తేదీల్లో రాయచూరు రంగమందిరంలో జిల్లాకు చెందిన పిల్లలకు సాంస్కృతిక, క్విజ్, రచన తదితర పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. చిన్నారులు విషమయ, కలుషిత వాతావరణంలో పెరుగుతున్నారని వారిని వీటికి దూరం చేయటమే కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చన్నబసవ, సంఘం విభాగ ఉపాధ్యక్షురాలు సంతోష్ నందిని కార్యక్రమాల పూర్తి వివరాలను వెల్లడించారు. తాలూకా విలేకర్ల సంఘం అధ్యక్షుడు హనుమేష్, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మహేష్, శాంతప్ప, మహాలింగప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

అర్జీని తోసిపుచ్చిన హైకోర్టు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : నారాయణగురు 172వ జయంతికి నారాయణగురు శక్తి పీఠానికి చెందిన ప్రణవానంద స్వామిని ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన అర్జీని హైకోర్టు తోసిపుచ్చింది. కన్నడ, సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమంలో తమ సముదాయానికి చెందిన ఏడుగురు మఠాధిపతులను కాదని, ప్రణవానంద స్వామికి అవకాశాన్ని ఇవ్వడాన్ని ప్రశ్నిస్తూ జాతీయ ఈడిగ మహామండలి అధ్యక్షుడు తిప్పే స్వామి అర్జీ వేసుకున్నారు. చివరి క్షణంలో అర్జీ వేసుకోవడంతో విచారణ సాధ్యం కాదని పేర్కొని ఆ అర్జీని జస్టిస్ సూరజ్ గోవింద రాజ్ తోసిపుచ్చారు.

ఆలయంలో చోరీ.. నిందితుడికి కఠిన శిక్ష

మంగళూరు, న్యూస్‌టుడే : బంట్వాళ తాలూకా బాళేపుణి గ్రామంలోని తోడకుక్కినార్ దేవాలయంలో ఆభరణాలు, వెండి వస్తువులు దొంగిలించిన ఆరోపణలు రుజువు కావడంతో బషీర్ (36) అనే నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.60 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. నిందితుడు 2009 ఫిబ్రవరి 27న దొంగతనం చేసి పదేళ్ల క్రితం దొరికిపోయాడు. తాలూకా కోర్టు విధించిన శిక్ష, జరిమానాను ప్రశ్నిస్తూ జిల్లా కోర్టులో అర్జీ వేసుకున్నాడు. దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సబబుగా ఉందని అతని అర్జీని న్యాయమూర్తి తోసిపుచ్చారు.

సిగరెట్ కాల్చొద్దన్నందుకే హత్య

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : బహిరంగ ప్రదేశంలో సిగరెట్ తాగకూడదని సూచించిన హరీశ్ అనే వ్యక్తిపై దాడి చేసి, హత్య చేసిన ఎనిమిది మంది నిందితులకు 58వ అదనపు సిటీ సివిల్, సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్షను విధించింది. వివేకనగరకు చెందిన జెరాల్డ్ ఆరోగ్య రాజ్, జేమ్స్‌కుమార్, వెంకటేశ్, విజయ్, కిరణ్, విక్రం, వినోద్‌కుమార్, విజయ్ శిక్షకు గురైన నిందితులు. శాంతినగర బి స్ట్రీట్‌లో హరీశ్ (32)ను 2017 అక్టోబరు 1న హత్య చేశారు. నేరం రుజువు కావడంతో వారికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

వలలో చిక్కి ఎలుగుబంటి మృతి


హొసపేటె, న్యూస్‌టుడే: వేటగాళ్లు వేసిన వలలో చిక్కుకొని ఎలుగుబంటి మృతి చెందిన ఘటన హొసపేటె తాలూకా తాళెబసాపుర అటవీ ప్రాంతంలో వెలుగు చూసింది. అడవి పంది, జింకలు, కుందేళ్లను పట్టుకోవటానికి వేటగాళ్లు వేసిన వలలో ఎలుగు చిక్కుకుంది. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. తీవ్ర అస్వస్థతతో ఉన్న ఎలుగును వల నుంచి విడిపించి, కమలాపుర జూకు చికిత్స కోసం తరలిస్తుండగా మృతి చెందిందని ఘటనా స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు తెలిపారు. వల గొంతుకు బిగించడంతో ఊపిరాడక మృతి చెందినట్లు వెల్లడించారు. అటవీశాఖ అధికారులు దీనిపై కేసు నమోదు చేసుకుని, వేటగాళ్ల కోసం గాలిస్తున్నారు.



ఎలుగుబంటి కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

కోరమంగల.. వంకరటింకర

గాడితప్పిన విస్తరణ పనులు



కోరమంగల రాజకాలువ ఆధునికీకరణ కొన్ని ప్రాంతాలకే పరిమితం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : లండన్, న్యూయార్క్ నగరాల తరహాలో బెంగళూరులోని కాలువలను ఆధునికీకరించాలనే ఆలోచనకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. వాననీటి ప్రవాహానికి ప్రత్యేకించిన కోరమంగల రాజకాలువను అభివృద్ధి చేసేందుకు గ్రేటర్ విజన్-20 పథకం అసంపూర్తిగా కొట్టుమిట్టాడుతోంది. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ఏర్పడినా అడుగు ముందుకు పడలేదు. ప్రభుత్వాలు మారుతున్నా పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానంతో 'కోరమంగల' పథకాన్ని ప్రారంభించారు. కాలువ ఒడ్డును పర్యాటక విడిదిగా మార్చాలనేది సంకల్పం. ఇందులోకి మురుగునీరు ప్రవహించకుండా శుద్ధీకరణ పనులు చేపడతారు. ఇందులో నిరంతరం ప్రవాహం ఉండేలా 120 ఎంఎల్‌డీ పరిమాణంలో శుద్ధీకరించిన నీరు ప్రవహించేలా చేయాలనేది ప్రణాళికలో ఓ భాగం. ప్రస్తుతానికి పది ఎంఎల్‌డీ నీటినే విడుదల చేస్తున్నట్లు పాలికె అధికారులు ధ్రువీకరించారు. ఈ పథకాన్ని 2018లో ముఖ్యమంత్రిగా పనిచేసిన యడియూరప్ప పథకానికి శంకుస్థాపన చేశారు. శాంతినగర ప్రయాణ ప్రాంగణ సమీపంలో ప్రాథమిక పనులు ఘనంగానే మొదలుపెట్టారు. సిటీ మార్కెట్ నుంచి వంకర టింకరగా బెళ్లందూరు వరకు 92 కిలోమీటర్ల పొడవునా సాగే 'కోరమంగల కాలువ' కోసం రూ.250 కోట్లు కేటాయించారు. అప్పు అవధిలో యంత్రాంగం జోరుగా స్పందించింది. ఆయన దిగిపోగానే అరకొర నిర్మాణాలన్నీ దిగాలుగా మిగిలిపోయాయి. ఇపుడు ఒక్క అడుగూ ముందుకు పడటం లేదు. శాంతినగర ప్రయాణ ప్రాంగణం నుంచి 50 కిలోమీటర్ల పరిధి వరకు కాలువ గట్ల బలోపేతం, ఒడ్డున ఆసనాల ఏర్పాటు, మొక్కల పెంపకం చేపట్టి వదిలేశారు. అక్కడక్కడ విద్యుత్తు దీపాలను అమర్చారు. పర్యాటక కేంద్రంగా విరాజిల్లాల్సిన పథకాన్ని కాంగ్రెస్ సర్కారు ముందుకు నడపడం ఓ కలగానే మిగిలిపోతుందా? నగరాభివృద్ధి విస్తృత అవసరాలను గుర్తించి కొలిక్కి తెస్తుందా? అనేది తేలాల్సిన అంశం.



నీటి మధ్యలో పూల మొక్కల పెంపకం



శాంతినగర బస్టాండు ముంగిట సాగిన ఆధునికీకరణ



లోతట్టు ప్రాంతాలకు చేరువలో కాలువ దుస్థితి ఇలా

భవంతి పైనుంచి దూకి.. యువతి బలవన్మరణం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : ఏడో అంతస్తు నుంచి కిందకు దూకిన జనని (23) అనే యువతి తీవ్రంగా గాయపడి మరణించగా, దిగువ అంతస్తులోని బాల్కనీలోకి పడి మాణిక్యం (25) అనే యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన వైట్‌ఫీల్డ్ ఠాణా పరిధిలో ఆదివారం కలకలం రేపింది. స్థానికంగా ఓ పీజీలో ఉంటున్న ఆమె తన స్నేహితునితో కలిసి కిందకు దూకింది. ఆత్మహత్యకు కారణాలను గుర్తించవలసి ఉందని వైట్‌ఫీల్డ్ ఠాణా పోలీసులు తెలిపారు. వారిద్దరి మధ్య ఏవైనా గొడవలు తలెత్తాయా? ఇంకేదైనా అంశం ఈ నిర్ణయానికి కారణమా అనే వివరాలను పోలీసులు విశ్లేషిస్తున్నారు.

యువకులకు దేహశుద్ధి


మైసూరు, న్యూస్‌టుడే : మద్యం తాగి కారు నడుపుతూ ఒక యువతిని ఢీకొట్టి ఆగకుండా పరారవుతున్న యువకులను స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. రామస్వామి కూడలిలో ఆ యువకులను కారు నుంచి కిందకు దించి దేహశుద్ధి చేసి పంపించారు. కేరళకు చెందిన యువకులు మద్యం తాగి కారు నడుపుతూ దారి మధ్యలో పక్క నుంచి ఒక యువతిని ఢీకొట్టి ముందుకు వెళ్లారు. పక్కకు పడిన యువతి, చిన్న గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. స్థానిక యువకులు బైకులపై వెంబడించి వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి, విడిచి పెట్టారు.

మట్టి గణపతి.. గట్టి సంకల్పం



విక్రయానికి సిద్ధంగా ఉన్న చిన్న విగ్రహాలు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : వినాయక చవితికి ప్రతిష్ఠించే విగ్రహాలు అన్నింటినీ బంక మట్టితోనే చేయాలని కాలుష్య నియంత్రణ మండలి, ప్రభుత్వం చెవినిల్లు కట్టుకుని పోరుతున్నా.. ఇప్పటికీ మార్కెట్‌లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ వర్ణాలు ఉపయోగించి చేసే రూపాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల దాడులు చేసి, పీఓపీ విగ్రహాలను అధికారులు స్వాధీనపరుచుకుంటున్నారు. ఎక్కువ శాతం కృత్రిమ విగ్రహాలు మార్కెట్లకు తరలి వెళుతున్నాయని సంప్రదాయ కళాకారులు ఆరోపిస్తున్నారు. ఆ విగ్రహాలను నియంత్రించకపోతే తామూ అదే రెండు దశాబ్దాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల సంఖ్య ఎక్కువ కావడంతో చెరువుల్లో నీరు, భూగర్భ జలాలు పాడవుతున్నాయని పర్యావరణవేత్తలు ఆక్రోశించారు. హావేరి జిల్లాలో 40 కుటుంబాలు, బెంగళూరులోని పాటరీ టౌన్‌లో మరికొన్ని కుటుంబాలు పోటీని, ఒత్తిళ్లను తట్టుకుని మట్టితోనే విగ్రహాలు తయారు చేస్తూ వస్తున్నారు. బంకమట్టితో చేసే విగ్రహాలతో తరహా పీఓపీ విగ్రహాలను తయారు చేసి విక్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలకు మెరుపు ఎక్కువ ఉంటుందని భావించే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని నగరంలోని వీధుల్లో టెంట్లు వేసుకుని విక్రయిస్తున్నారని మట్టితో విగ్రహాలను చేసి విక్రయించుకునే కళాకారుడు సంజీవ్ కుమార్ తెలిపారు. పోల్చితే పీఓపీ విగ్రహాల ధరలు తక్కువ కావడంతో వినియోగదారులు వాటి కొనుగోలుకూ మొగ్గు చూపిస్తున్నారని సంజీవ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. హావేరిలో కరోనా మహమ్మారి ముందు వరకు మట్టి విగ్రహాలే ఉండేవి. అక్కడ కూడా ఇప్పుడు పీఓపీ ఉపయోగించి చేసే వాటి సంఖ్య ఎక్కువైంది. హావేరిలో ఇకపై పీఓపీ వాడిన వాటిని వినియోగించవద్దనే జాగృతితో పాటు, వాటిని తయారు చేసే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లాధికారి డాక్టర్ విజయ మహంతేశ్ దానమ్మనవర్ తెలిపారు.



భారీ విగ్రహాన్ని తయారు చేస్తున్న కళాకారుడు

వెండితెరపైకి మహామార్గం!

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాయఫిలింస్ పతాకంపై మంజునాథ్ టి.ఆర్ నిర్మిస్తున్న 'ఎన్‌హెచ్66' చిత్రం తెరకెక్కిస్తున్నారు. ఈ క్రమంలో కథానాయిక శృతిహరిహరన్ ఫస్ట్‌లుక్‌ను ఇటీవల విడుదల చేశారు. ఆమెతో పాటు ప్రమోద్ శెట్టి, రాజేశ్ నటరంగ తదితరులు ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు. ఇది వాహన సంచార కథ. మంగళూరు నుంచి ముంబయి మార్గంలో జరిగిన సంఘటనల ఆధారంగా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రమోద్‌శెట్టి డ్రైవర్‌గా నటిస్తుండగా, శృతి హరిహరన్ ప్రయాణికురాలిగా నటిస్తున్నారు. చిత్రీకరణ చివరి దశకు వచ్చిందని త్వరలో విడుదల చేయనున్నట్లు నిర్మాత మంజునాథ్ తెలిపారు.



శృతి హరిహరన్

జాంబిరెడ్డి 2 టీజర్ విడుదల

హనుమాన్, మిరాయ్ చిత్రాల్లో నటించి గుర్తింపు పొందిన హీరో తేజ సజ్జా నటిస్తున్న 'జాంబిరెడ్డి2 ఎన్‌ఎక్స్‌టీ ఎల్‌వీఎల్- డెడ్ ఆర్ ఆలైవ్' చిత్రం టీజర్ విడుదల చేశారు. ప్రముఖ హీరో ఉపేంద్ర, బాలీవుడ్ నటి శనాయాకపూర్ ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్యాలను చిత్రీకరించారు. తేజసజ్జా కారుపై నటించిన దృశ్యాలను విడుదల చేసినట్లు దర్శకుడు సుపర్ణ ఎస్.వర్మ తెలిపారు. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, జపాన్, నేపాల్ భాషల్లో విడుదల చేయనున్నారు.



ఆసక్తిగా హీరో తేజ సజ్జా

జోరుగా రోలెక్స్ చిత్రీకరణ



కోమల్‌కుమార్, సోనాల్ మొంతెరో, వినోద్ ప్రభాకర్

కోమల్‌కుమార్, సోనాల్ మొంతెరో, వినోద్ ప్రభాకర్ నటిస్తున్న 'రోలెక్స్' సినిమా చిత్రీకరణ జోరుగా సాగుతోంది. విభిన్న కథా చిత్రమని దర్శకుడు శ్రీనివాస్ మండ్య తెలిపారు. ఇది హాస్యభరితమైన చిత్రమని అన్నివర్గాలను ఆకట్టుకుంటుందని తెలియజేశారు. అచ్యుత్ కుమార్, అరుణా బాలరాజ్, నవీన్‌పడిల్, రాణా తదితరులు ఇందులో నటిస్తున్నారు.

గ్రామాలకు మధుసూదనసాయి జలధార

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలో తాగునీటికి సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామాల్లో నీటి శుద్ధీకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సద్గురు మధుసూదన సాయి ప్రకటించారు. ఎంపికచేసిన గ్రామాల్లో ప్రతి కుటుంబానికీ నిత్యం 20 లీటర్ల తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తుమకూరులో నిర్వహించిన ఓ సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించామన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా అనంతపురంతో పాటు పలు చోట్ల తాగునీటి సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. నేపాల్‌లో వరదలు సృష్టించిన విపత్తుల్లో చిక్కుకున్న బాధితులకు సహాయాన్ని అందించేందుకు ఆ దేశంలో ఉన్న తమ బృందాలకు సూచనలు చేశామన్నారు. ఇక్కడి నుంచీ కొందరు వాలంటీర్లను పంపించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. పర్యావరణ మార్పులతోనే ఇటువంటి విపత్తులు ఎదురవుతున్నాయని చెప్పారు. వాతావరణంలో వేగంగా వచ్చే మార్పులను అడ్డుకోకపోతే విపత్తులను ఎదుర్కొనవలసి ఉంటుందని హెచ్చరించారు.





మధుసూదన్‌సాయి



బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	105
క్యారెట్-	120
బీరకాయలు-	70
క్యాబేజీ-	45
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	50
సొరకాయ-	55
దొండకాయలు-	55
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	125
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	65
ఉల్లి(సాధారణ)-	55
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	225
బీట్‌రూట్-	55
వంకాయలు-	50
బెండకాయలు-	45
ముల్లంగి-	50
నిమ్మకాయ-	255

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	375
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	385
అరటి కాయలు-	45
సపోటా-	45
పైనాపిల్-	55
బొప్పాయి-	45
ఆరంజి-	195
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

పంచాయతీ లైబ్రేరియన్లకు వేతనాల పెంపు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీ గ్రంథాలయాల్లో పని చేసే లైబ్రేరియన్లకు రూ.19,200 కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే వెల్లడించారు. రాష్ట్రంలో దాదాపు 5,420 గ్రంథాలయాలున్నాయని, వాటిల్లో పని చేసే వారికి ప్రస్తుతం రూ.12 వేలే ఇస్తున్నట్లు వివరించారు. ఈ పరిస్థితిలో మార్పు తెస్తామని ఆయన ఆదివారం ఇక్కడ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కనీస వేతనం చెల్లింపు మా లక్ష్యమని అంగీకరించారు. ప్రజల నుంచి వసూలు చేసే లైబ్రరీ సెస్సు ద్వారా వేతనాలు చెల్లిస్తామన్నారు. గ్రామీణుల్లో పుస్తకాలు, పత్రికలు చదివే అలవాటు పెంచుతామని హామీనిచ్చారు.

బెంగళూరు విపణిలోకి మహీంద్ర బీఈ 6 స్పోర్టెక్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : మహీంద్ర సంస్థ ప్రజాదరణ పొందిన ఎలక్ట్రిక్ ఎస్‌వీయూ బీఈ-6 వాహన శ్రేణిలో బీఈ-6 స్పోర్టెక్ వాహనాన్ని బెంగళూరు విపణిలోకి విడుదల చేసింది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రూ.11.45 లక్షల నుంచి బెంగళూరులో ధరలు ప్రారంభమవుతాయని సంస్థ యాజమాన్య ప్రతినిధి కిరణ్ మనేలి తెలిపారు. రూస్నో స్యాటిన్, రూబి వెల్వెట్, గ్రాఫైట్ స్టార్మ్, ఆరెంజ్ స్యాటిన్ వర్ణాల్లో అందుబాటులోకి వస్తున్న ఈ కారులో కృత్రిమ మేధస్సు ఏజెంట్లు, వందకు పైగా ప్రముఖ పనులు చేసే 48 యాప్‌లకు ఉపకరించనున్నట్లు ఆయన వివరించారు.

గులాబీ నడవాలో నాజూకు పయనం!

కొత్త మెట్రోకు త్వరలోనే పచ్చజెండా



బెమెల్ తయారు చేసిన పైలెట్ రహిత గులాబీ మెట్రో రైలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో గులాబీ మార్గం సెప్టెంబరు నెలాఖరులో రైలు సంచారానికి సిద్ధమవుతోంది. కేంద్ర మెట్రో రైలు సురక్షిత కమిషన్ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారు. అన్ని రకాల ప్రయోగాలను పూర్తి చేశారు. సంచార రద్దీ అధికంగా ఉండే బన్నేరుఘట్ట ప్రాంతంలో వాహన సంచారం అదుపులోకి రానుంది. సెప్టెంబరు నుంచి గులాబీ మార్గంలో పైలెట్ రహిత మెట్రో రైలు సంచారానికి సిద్ధం చేస్తున్నారు. గులాబీ కారిడార్‌లో రైలు సంచారం ప్రారంభమైయితే రహదారిపై సంచార రద్దీ నియంత్రణలోకి వస్తుందని బీఎంఆర్‌సీఎల్ అధికారులు అంచనా వేస్తున్నారు. గులాబీ మార్గంలో సంచరించే పైలెట్ రహిత ఐదు రైళ్లను బెమల్ కంపెనీ సిద్ధం చేసింది. వాటిని ఉపరితల వంతెనపై ప్రయోగాత్మకంగా పరుగులు తీయిస్తున్నారు. కాళేనాఅగ్రహార నుంచి నాగవార వరకు గులాబీ మార్గాన్ని నిర్మించారు. నాగవార నుంచి తావరెకెరె వరకు నిర్మించిన సొరంగ మార్గం దేశంలోనే అత్యంత పొడవుగా రికార్డుల కెక్కింది. 7.5 కిలోమీటర్ల ఉపరితల వంతెనపై సంచారానికి దారిచ్చారు. ఆమార్గంలో ఆరు మెట్రో స్టేషన్లను నిర్మించారు. డెయిరీ కూడలి నుంచి నాగవార వరకు 13 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని నిర్మించారు. ఆమార్గంలో 12 భూగర్భ స్టేషన్ల నిర్మాణం ఓ అద్భుతమే. ఈఏడాది డిసెంబరులో భూగర్భ మార్గంలో రైలు సంచారాన్ని ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఉపరితల వంతెనకు అనుగుణంగా నిర్మించిన స్టేషన్ల నిర్మాణాలను పూర్తి చేసి సాంకేతిక పరమైన పనులు సాగుతున్నాయని అధికారులు తెలిపారు. సిగ్నల్ వ్యవస్థ, స్టేషన్ల ప్లాట్‌ఫారాల నిర్మాణం తదితర పనులు పూర్తయినట్లు బీఎంఆర్‌సీఎల్ ఎండీ డాక్టర్ రవి శంకర్ వివరించారు. హెబ్బాల్ నుంచి అంతర్జాతీయ విమానాశ్రయానికి 2027లో ఈ కొత్త నడవాను విస్తరిస్తామనే విశ్వాసం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా 175 కిలోమీటర్ల మెట్రో రైలు సంచారం అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం 92 కిలోమీటర్ల పరిధిలో నాజూకు రైళ్లు సంచరిస్తున్నాయి.



బన్నేరుఘట్ట రహదారిలో మెట్రో ఉపరితల వంతెన



కొత్త రైలు బోగి లోపల భాగం

అవినీతిపై ప్రశ్నించే నైతికత గాలికి లేదు

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రజల సొమ్మును లూటీ చేసి, అటవీ సంపదను నాశనం చేసి జైలు శిక్ష అనుభవించి..బెయిల్‌పై ఉన్న 'గను'డు గాలి జనార్దన్ రెడ్డి మరొకరిని విమర్శించడం, దెయ్యాలు వేదాలు చదివినట్లుగా ఉందని గనుల లీజుదారుడు, అక్రమ గనులపై పోరాటం చేస్తున్న టపాల గణేష్ తీవ్రంగా ఆరోపించారు. ఆయన కలిసిన విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉన్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) అక్రమ గనుల కేసుల్లో మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డిని హైదరాబాద్ సీబీఐ విశేష న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. చట్టం ముందు నేరస్థుడిగా నిరూపితుడైన వ్యక్తికి బహిరంగ వేదిక ముందు గాని..మీడియా ముందు గాని మాట్లాడే నైతిక హక్కు ఉండదు. చట్టం ముందు నేరస్థుడిగా నిరూపితుడైన వ్యక్తికి బహిరంగ వేదిక ముందు మాట్లాడే నైతిక హక్కు ఉండదు. కోర్టులో శిక్ష పడిన తర్వాత...శిక్ష తగ్గించాలని వేడుకున్నారు. జైలు జీవితం గడిపారు..అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు. తీర్పు వెలువడిన తర్వాత కూడా, ప్రజల డబ్బును దోచుకుని అడవులు, సహజ వనరులను ధ్వంసం చేసిన వారిని రాజకీయ పార్టీలు రక్షించడం, వారి కోసం పత్రికా సమావేశాలు నిర్వహించడం, ప్రజాస్వామ్యానికి గొప్ప అవమానం అని టపాల గణేష్ ఆరోపించారు.



టపాల గణేష్, గనుల లీజు దారుడు

జ్ఞాపకాలను మిగిల్చిన చిత్రవేదిక



తీగపై జంట కప్పల విన్యాసం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: 'వెర్టోరమ-బియాండ్ ది ఫోకస్' ఛాయాచిత్ర ప్రదర్శనకు ఆదివారం రాత్రి తెరపడింది. ఈ ప్రదర్శనను చిత్రకళా పరిషత్తులో యూత్ ఫొటోగ్రఫిక్ సొసైటీ (వైపీఎస్) నిర్వహించింది. 56 ఏళ్లుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఛాయాచిత్ర గ్రాహకులకు పోటీలు నిర్వహిస్తున్న వైపీఎస్ వివిధ సందర్భాల్లో ఫొటోగ్రాఫర్లు తీసిన ఫొటోల నుంచి కొన్నింటిని ఎంపిక చేసి ప్రదర్శించారు. రీఫ్రేమ్, షూట్, షేర్, విన్ పేరిట ఔత్సాహిక గ్రాహకులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసేందుకు ఓటింగ్ నిర్వహించారు. గెలుపొందిన ఫొటోలకు ప్రోత్సాహకాలను అందిస్తామని వైపీఎస్ అధ్యక్షుడు మంజు వికాస్ శాస్త్రి తెలిపారు. ప్రదర్శనను విద్యార్థులు, యువత వీక్షించారు.



వివిధ విభాగాల్లో ఉంచిన ఛాయాచిత్రాల సమాహారం!



జలపాతం వీక్షించేందుకు నిర్మించిన వంతెన

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

మంత్రి కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన సీఎం


వధూవరులు, మంత్రి కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దేవనహళ్లిలోని ఒక పంచతారా హోటల్‌లో మంత్రి భైరతి సురేశ్, పద్మావతి దంపతుల కుమార్తె డాక్టర్ స్వాతి వివాహ నిశ్చితార్థానికి ముఖ్యమంత్రి శివకుమార్, ఆయన భార్య ఉష, కుమార్తె ఐశ్వర్య హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకుడు వెంకట రమణేగౌడ (స్టార్ చంద్రు), కుసుమ దంపతుల కుమారుడు చిరంత్‌తో డాక్టర్ స్వాతి వివాహం నిశ్చయమైంది.

ఉప రాష్ట్రపతితో చర్చలు



కర్ణాటక వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో బెంగళూరు లోక్‌భవన్‌లో భేటీ అయ్యారు. సమాఖ్య నిర్వహిస్తున్న కార్యక్రమాలు, రానున్న వ్యవస్థాపక దినోత్సవం, పర్యాటక సమ్మేళనం తదితరాలను వివరించారు. వాటిలో ఒక కార్యక్రమంలో పాల్గొనాలని ఉప రాష్ట్రపతిని సమాఖ్య అధ్యక్షురాలు ఉమారెడ్డి కోరిన సందర్భమిదీ. చిత్రంలో రాజ్యసభ సభ్యుడు లెహర్ సింగ్ సిరోయా, సమాఖ్య ప్రతినిధులు టి.సాయిరాం ప్రసాద్, బీపీ శ్రీధర్, ఎంజీ బాలకృష్ణ తదితరులున్నారు **(న్యూస్‌టుడే, గాంధీనగర)**

హోసూరు కబుర్లు

కగ్గదాసం ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ


మొక్క నాటుతున్న మంత్రి అరుణ్ రాజ్, ఎమ్మెల్యే, అధికారులు

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట శివారు కగ్గదాసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ అరుణ్‌రాజ్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల వివరాలు, చికిత్స విధానం, నాణ్యత, మొదలైన వాటిపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. గతంలో ఐదేళ్ల పాటు ఇదే ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేశానని, అప్పుడు ఇక్కడ హోటళ్లు లేవని, డెంకణీకోట నుంచి భోజనం తెప్పించుకునేవాళ్లమని తన జ్ఞాపకాలను అధికారులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కృష్ణగిరి ఎమ్మెల్యే ముకుందన్, ఆరోగ్యశాఖ ఉప డైరెక్టర్ సోమసుందరం, యూనియన్ ఆరోగ్య అధికారి సుచరిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలు ప్రారంభం


ప్రారంభిస్తున్న నాయకులు, కార్యకర్తలు

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట తాలూకా తళి, కెలమంగలం యూనియన్లలో సీపీఎం మహాసభలు నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజల సమస్యలు, చేపట్టాల్సిన పోరాటాల వివరాలను చర్చించారు. యూనియన్ అధ్యక్షుడు రాజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు బద్రి, సురేశ్, ప్రకాశ్, నటరాజన్, అనుమప్ప, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురువుల మార్గదర్శనంలో విద్యాభివృద్ధి

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : అపురూపమైన సాంస్కృతిక ఆధ్యాత్మిక కళ, హరికథా సంకీర్తన కళను మరింత అభివృద్ధి చేసి ముందుతరాలకు అందించాలని ప్రముఖ హిందుస్థానీ సంగీత విద్వాంసుడు పండిత్ వినాయక తోరవి పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీతానికి, హరికథా సంకీర్తనకు అవినాభావ సంబంధముందన్నారు. నగరంలోని షడ్జ కళాకేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో నాడోజ భద్రగిరి అచ్యుతదాస, కీర్తనాచార్య లక్ష్మణదాస సంస్మరణార్థం విద్యాభవన్‌లో కథాకీర్తన వైభవాన్ని నిర్వహించారు. మంగళూరుకు చెందిన రామకృష్ణ మఠం అధ్యక్షుడు జితకామానంద మహారాజ్ మాట్లాడుతూ అచ్యుతదాసుల హరికథలో ప్రేక్షకుల్ని కట్టిపడేసే అద్భుత మంత్రశక్తి ఉందన్నారు. విద్యాభివృద్ధికి గురువుల మార్గదర్శనం ఎంతైనా అవసరంగా తెలిపారు. శిష్యులకు గురువులపై వినయ విధేయతలు ఉండాలన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణదాస్ స్వామీజీ రచించిన శ్రీమద్భాగవత ప్రవచన గ్రంథాన్ని విడుదల చేశారు. పండిత్ వినాయక్ తోరవి, విద్యాభవన్ డైరెక్టర్ అంతరిక్ష కళాచిత్రకారుడు ఎచ్.ఎన్.సురేశ్, హరికథా సంకీర్తన విదుషి నారాయణి దామోదర్‌లను సంస్థ ఆధ్వర్యంలో జితకామానంద స్వామీజీ మహారాజ్ సత్కరించారు. విద్వాన్ రమానందభట.. హరికథ ప్రేక్షకుల్ని భక్తి పారవశ్యులను చేసింది.


విద్యాభవన్ డైరెక్టర్ సురేశ్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు


గ్రంథావిష్కరణలో ప్రముఖులు

దూండిరాజ్ ఆత్మకథ పుస్తకావిష్కరణ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : కవి, నాటక కళాకారుడు దూండిరాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా నగరంలోని అంకిత పుస్తక సంస్థ ఆయన రచించిన ఆత్మకథ, మరికొన్ని పుస్తకాలను బి.ఆర్.లక్ష్మణ్‌దూండి, తదితరులు విడుదల చేశారు. ముఖ్య అతిథిగా కవి వై.వి.గుండూరావ్.. దూండిరాజ్ జీవన విశేషాలను వివరించారు. కుగ్రామంలో జన్మించిన ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తన పాటలు, కవిత్వాల ద్వారా ప్రజల మనసులను గెలుచుకున్నారని శ్లాఘించారు. ఆయన రచనలను అభిమానులు ఆదరించాలన్నారు. దూండిరాజ్‌ను సంస్థ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరయ్యారు.


పుస్తకాలను విడుదల చేస్తున్న ముఖ్య అతిథులు

రూ.52 వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు


భూమిపూజ చేస్తున్న కేంద్ర మంత్రి సోమణ్ణ, ఎంపీ గోవింద కారజోళ, నాయకులు

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : రాష్ట్రంలో రైల్వే పనుల అభివృద్ధికి రూ.52 వేల కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ రైల్వే స్టేషన్ వద్ద వంతెన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. ఇప్పటికే రూ.15 వేల కోట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దావణగెర, చిత్రదుర్గ, తుమకూరు రాయదుర్గ-పావగడ, తుమకూరు నూతన రైల్వే లైన్ల పనులను 2028 నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 62 రైల్వే స్టేషన్లను ఆధునీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 33 రైల్వే నూతన వంతెనల నిర్మాణం మరో పది నెలల్లో పూర్తవుతాయన్నారు. రైలు, జాతీయ రహదారులు దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ గోవిందకారజోళ, ఎమ్మెల్యే వీరేంద్ర, మాజీ ఎమ్మెల్యేలు తిప్పారెడ్డి, బసవరాజన్, నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు తాజ్‌పీర్, రైల్వేశాఖ అధికారి శబ్బాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు నాడప్రభు కెంపేగౌడ


కెంపేగౌడ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్, తదితరులు

పావగడ, న్యూస్‌టుడే : బెంగళూరు నగర నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన కెంపేగౌడ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ పేర్కొన్నారు. తాలూకాలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన కెంపేగౌడ జయంతి కార్యక్రమంలో కెంపేగౌడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెంపేగౌడ మేధాశక్తిని, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కన్నడ చిత్రనటుడు రంగాయణ రఘు, మాజీ ఎమ్మెల్యే కె.ఎం.తిమ్మరాయప్ప, కాంగ్రెస్ నేతలు డి.మంజునాథ, ఎం.ఎల్.గోపి, పుట్టణ్ణ, మాజీ పురసభ సభ్యుడు రవి, కృష్ణప్ప, శివమూర్తి, హనుమంతరాయప్ప, రంగస్వామి, నాగేంద్రప్ప, శివు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మత్స్యకారులకు రక్షణ

కార్వార, న్యూస్‌టుడే: అరేబియా సముద్రంలో అంజుదీవ్ ద్వీపానికి సమీపంలో శ్రీమాతా మత్స్యకారుల బోటు సముద్రంలో మునిగిపోయింది. అందులోని 24 మంది మత్స్యకారులు వేస్తున్న కేకలను గమనించి, సమీపంలో చేపలవేటలో ఉన్న మత్స్యకారులు 5 బోట్లలో వచ్చి వారిని రక్షించారు. ఇటీవలి కాలంలో సముద్రంలో మునిగిపోయిన బోట్లలో ఇది మూడోదని మత్స్యకారులు తెలిపారు.

ఆర్యవైశ్య విద్యార్థుల అభివృద్ధికి కృషి


విద్యార్థులను సత్కరిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

పావగడ, న్యూస్‌టుడే : ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్య సముదాయ ప్రతిభావంతులైన విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆర్యవైశ్య సేవా కమిటి కమిటి అధ్యక్షుడు కె.వి.శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని చాకలికుంట సమీపంలోని శిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య సేవా కమిటి ప్రథమ వార్షికోత్సవంలో 40 మంది ప్రతిభావంత విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, 25 మందికి విద్యార్థి వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటి ఉపాధ్యక్షుడు రామమూర్తి, ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్, సహ కార్యదర్శి లక్ష్మిగుండయ్య జ్ఞానబోధిని పాఠశాల కార్యదర్శి కె.ఎస్.అనిల్‌కుమార్, వైద్యులు శివకుమార్, జయంతి, అజయ్, ప్రజ్వల్, ఉజ్వల్, సీఏలు సాయిప్రణీత్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కార్యాలయాన్ని ప్రారంభించిన సిద్ధు, యతీంద్ర


సిద్ధుకు ఫొటోను బహుమతిగా ఇస్తున్న శివకుమార్, నేతలు

మైసూరు, న్యూస్‌టుడే : విధాన పరిషత్తుకు కొత్తగా నామినేట్ అయిన సీనియర్ విలేకరి శివకుమార్.. మైసూరులో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా వ్యవహారాల బాధ్యుడు యతీంద్రతో కలిసి మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జలదర్శిని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలోని కార్యాలయాన్ని ప్రారంభించారు.

సీనియర్ బిలియర్డ్స్ పోటీ విజేతగా ఉమాదేవి



బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక బిలియర్డ్స్ స్నూకర్ సంఘం నిర్వహిస్తున్న సీనియర్ మహిళల బిలియర్డ్స్ పోటీలో అంతర్జాతీయ క్రీడాకారిణి ఉమాదేవి విజేతగా నిల్చింది. తొలి పోటీలో సమీక్షాదేవన్‌పై, రెండో పోటీలో కీర్తనపాండియన్‌పై ఉమాదేవి నెగ్గింది. ఉమాదేవి మొదటి స్థానం, కీర్తనాపాండియన్, సమీక్షాదేవన్ రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నారు. చేపట్టారు.

మహా గణపతి ఉత్సావాలకు సర్వం సిద్ధం


విలేకర్లతో మాట్లాడుతున్న అధ్యక్షుడు శేఖర్, పదాధికారులు

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు హిందూ మహాగణపతి సేవాసమితి ఆధ్వర్యంలో తొమ్మిదో ఏట గణేశ ఉత్సవాన్ని వైభవోపేతంగా ఆచరించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని సమితి అధ్యక్షుడు టి.బి.శేఖర్ తెలిపారు. స్థానిక వివేకానంద రోడ్డులోని జైభారత్ టవర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బి.జి.ఎస్ సర్కిల్‌లోని నాగరకట్టే గణపతి దేవాలయంలో వినాయక చతుర్థి సందర్భంగా సెప్టంబరు 12న వివిధ మఠాల స్వామీజీల నేతృత్వంలో నగర శివారులోని క్యాత్సంద్ర జాస్‌టోల్ నుంచి బటవాడి మీదుగా నాగరకట్టె గణపతి దేవాలయం వరకు గణేశుడిని ఘనంగా ఊరేగిస్తూ పురప్రవేశం చేస్తామన్నారు. సెప్టంబరు 14న గణపతి ప్రతిష్ఠాపన చేస్తామన్నారు. 18 రోజుల తర్వాత అక్టోబరు 3న నిమజ్జన చేస్తామని వెల్లడించారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ కళాకారులు విచ్చేసి తమ కళా నైపుణ్యాలను ప్రదర్శిస్తారన్నారు. హిందువుల్లో దాగిన ధార్మిక కార్యక్రమాలకు సరికొత్త మెరుగులు దిద్దడానికి 1893లో లోకమాన్య బాలగంగాధర తిలక్.. గణేశ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. ధార్మిక కైంకర్య ఆచరణతో స్వాతంత్ర్య పోరాటానికి పునాదిగా నిలిచిందని శేఖర్ గుర్తు చేశారు. సమావేశంలో స్వాగత సమితి పదాధికారులు రమేశ్‌బాబు, మంజేష్, కృష్ణయ్య, నరసింహమూర్తి, ధనియాకుమార్, మారణ్ణపాళేగార్, ఓహిలేశ్వర్, మోహన్‌కుమార్, సుజాత సంజేగౌడ, వనితా మురుగేశ్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలో స్వచ్ఛత, ఖాళీ ఇంటి స్థలంలో పరిశుభ్రత, గుర్తు తెలియని వాహనాలు తొలగింపు తదితర కార్యక్రమాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి కృష్ణబైరేగౌడ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రహదారులు, పాదచారి మార్గాలు, ఖాళీ ప్రదేశాల్లో ఏళ్ల తరబడి నిలిపి ఉన్న వాహనాలను నోటీసులు అంటించి తొలగించాలని, ఆపనులు చేపట్టకపోతే సంబంధించిన అధికారులపై చర్య తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు 1211 కిలోమీటర్ల పాదచారి మార్గాల ఆక్రమణలు తొలగించారని, ఇంకా మూడు వందల కిలోమీటర్ల పరిధిలో తొలగించాల్సి ఉందన్నారు. లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చెత్త నుంచి స్వాతంత్ర్యం అభియాన్ పథకానికి ఎలాంటి గడువు విధించలేదన్నారు. నిరంతరం చెత్త తొలగించే పనులు కొనసాగించాలన్నారు. ఖాళీ ఇళ్ల స్థలాలను శుభ్రం చేయాలని, అందుకు అవుతున్న ఖర్చును యజమానుల నుంచి వసూలు చేయాలని సూచించారు. శుభ్రం చేసిన తర్వాత మళ్లీ చెత్త వేస్తే ఎక్కువ మొత్తం జరిమానా విధించి వసూలు చేయాలని మంత్రి ఆదేశించారు.

నూతన ఎస్పీగా పద్మిని సాహు


కుశాల్ నుంచి రాజదండాన్ని అందుకుంటున్న పద్మిని సాహు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : జిల్లాకు నూతన ఎస్పీగా పద్మిని సాహు నియమితులయ్యారు. ఒడిశాకు చెందిన పద్మిని 2015 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి. ఆమె 2021లో కర్ణాటక కేడర్‌కు బదిలీ అయ్యారు. చామరాజనగర జిల్లా ఎస్పీగా సేవలు అందించారు. పద్మిని స్థానంలోకి ఎస్పీగా కుశాల్ చౌక్సే వెళ్లనున్నారు. తన కార్యాయలంలో పద్మినికి ఆయన రాజదండం అందజేశారు. గతంలో చిక్కబళ్లాపురలో మహిళా ఎస్పీలు దివ్య గోపీనాథ్, చైత్రలు ఎస్పీలుగా సేవలు అందించారు. జిల్లాకు మూడో మహిళా ఎస్పీగా పద్మిని బాధ్యతలు చేపట్టారు.

బాలల్లో ప్రతిభ వెలికి తీయాలి



వేదికపై శశికళ అన్నాసాహెబ్ జొల్లె, తదితరులు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : బాలల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని వెలికితీస్తే ఆణిముత్యాలుగా మారుతారని మాజీ మంత్రి శశికళ అన్నాసాహెబ్‌జొల్లె తెలిపారు. ఆదివారం కొండజ్జి బసప్ప ఆడిటోరియంలో స్వస్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన స్వస్తి కళా వైభవ-2026ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నేటి బాలలు తెలివి కలిగిన వారని, అన్నింట్లో ప్రతిభను చూపుతారని చెప్పారు. బాలలను అన్నివిధాలా ప్రోత్సాహించాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి మురుగన్, నిర్వహక సమితి అధ్యక్షురాలు డాక్టర్ రజనీ పద్మనాభన్, బృందావన్ విద్యా ట్రస్టు డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీరంగసాయి తదితరులు పాల్గొన్నారు.

కన్నడిగులను తీసుకువచ్చేందుకు చర్యలు


సమీర్ శుక్లా నుంచి వివరాలు పొందుతున్న ముఖ్యమంత్రి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : నేపాల్‌లో వరదల్లో చిక్కుకుపోయిన కన్నడిగులను వెనక్కు తీసుకువచ్చేందుకు చర్యలు వేగవంతం చేశామని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. దిల్లీలో కర్ణాటక భవన్‌లో రెసిడెంట్ కమిషనర్ సమీర్ శుక్లా నుంచి ముఖ్యమంత్రి పలు వివరాలు పొందారు. ఇప్పటి వరకు 54 మందిని నేపాల్ నుంచి దిల్లీకి, అక్కడి నుంచి కర్ణాటకకు తీసుకొచ్చామని చెప్పారు.

కరాటేలో సత్తాచాటిన విద్యార్థులు


జ్ఞాపికలు, ప్రమాణ పత్రాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : మండ్య జిల్లా మళవల్లిలో నిర్వహించిన అఖిల భారత కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిక్కబళ్లాపురకు చెందిన విద్యార్థులు బహుమతులు, జ్ఞాపికలు దక్కించుకున్నారు. హేమప్రియ, ఖుషీ ప్రియ, మదన్‌గౌడ, యశస్‌లు మొదటి స్థానం, జీవిత అక్షర రెండో స్థానం, కుశాల్ మూడో స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. వీరందరూ కరాటే మాస్టర్ జి శిహాన్ నాగేంద్ర వద్ద శిక్షణ పొందారు.

రైలు బోగీలో వచ్చిన శవం

ధార్వాడ, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని సొల్లాపుర నుంచి ధార్వాడ రైల్వే స్టేషన్‌కు వచ్చిన రైల్లో ఒక మహిళ మృతదేహాన్ని గుర్తించారు. మహిళల కోసం రిజర్వు చేసిన ఈ బోగీలో ఆమె మృతదేహం అర్ధనగ్న స్థితిలో ఉంది. రాత్రి ప్రయాణం సమయంలో ఆమెపై అత్యాచారం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ధార్వాడ రైల్వే ఠాణా, విద్యాగిరి ఠాణా పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు.

ముగిసిన పన్ను వివాదం

బెంగళూరు (రాజాజీనగర) : విశ్వేశ్వరయ్య టెక్నికల్ యూనివర్సిటీ ఆదాయ పన్నుకు సంబంధించిన వివాదాన్ని 14 ఏళ్ల అనంతరం పరిష్కరించుకుంది. పన్ను చెల్లింపులకు సంబంధించి వంచనలు జరిగాయన్న ఆరోపణలతో వర్సిటీకి చెందిన పలు ఖాతాలను ఐటీ అధికారులు జప్తు చేశారు. తాము చెల్లించవలసిన దానికన్నా ఎక్కువ చెల్లించామని వర్సిటీ తరఫు న్యాయవాదులు వాదిస్తూ వచ్చారు. విచారణ పూర్తయిన అనంతరం వర్సిటీ అదనంగా రూ.700 కోట్ల పన్ను చెల్లించిందని తేటతెల్లమైంది. ఆ మొత్తాన్ని వెనక్కు తీసుకునేందుకు మార్గం సుగమమైందని వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎస్ విద్యాశంకర్ తెలిపారు.

తెలుగు తేజానికి పురస్కారం



బొగ్గవరపు మాల్యాద్రికి అవార్డు అందిస్తున్న మంత్రి కందుల దుర్గేశ్, తదితరులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గిడుగు వెంకటరామమూర్తి జయంతి, తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో బెంగళూరు నగరానికి చెందిన డాక్టర్ బొగ్గవరపు మాల్యాద్రికి తెలుగు భాషా పురస్కారం-2026 ప్రదానం చేశారు. ఆ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతిని ఆయన అభివృద్ధి చేయడంతో పాటు పరాయి రాష్ట్రం నుంచి తెలుగు తేజం తెలుగు మాసపత్రికను నడుపుతున్నారు. నెల్లూరు జిల్లా నివాసి అయిన మాల్యాద్రి బెంగళూరు నగరంలో తెలుగు భాషాభివృద్ధికి తమవంతు సేవలు చేస్తున్నారు. పురస్కారం స్వీకరించడంపై నగరంలోని తెలుగు ప్రముఖులు ఆయనను అభినందించారు.

వైభవంగా రాఘవేంద్రుడి ఆరాధనోత్సవాలు


పూజలు అందుకుంటున్న రాఘవేంద్రుడు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా జయనగర, రాజాజీనగర, రాజ్‌కుమార్ రోడ్డు, కెంగేరి తదితర ప్రాంతాల్లోని రాఘవేంద్రస్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి ఉపవాసాలు ఉన్న భక్తులు, సాయంత్రం నుంచి ఆలయాలకు వెళ్లి పూజలు చేసుకుని, ప్రసాదం తీసుకుని ఉపవాసాన్ని విరమించారు.


హనుమ, భీమ, మధ్వారాయుల బృందావనం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : జయనగరలోని నంజనగూడు రాఘవేంద్రస్వామి మఠంలో ఆరాధనోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన మధ్యారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మఠం వ్యవస్థాపకుడు ఆర్.కె.వాదీంద్రాచార్యుల నేతృత్వంలో పాదపూజ, కనకాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్వామి విగ్రహాన్ని నవరత్నకవచంతో అలంకరించారు. మూల బృందావనాన్ని పూలతో అలంకరించారు. సినీనటుడు శ్రీనాథ్, విశ్రాంత ఐజీపీ గోపాల్ హోసూరు తదితరులు రాఘవుడి సన్నిధిలో పూజలాచరించారు. * కెంగేరి ఉపనగరం కేబీహెచ్ కాలనీ నేతాజీ లేఅవుట్‌లో ఉన్న శ్రీకృష్ణమఠంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సావాలను ఘనంగా ఆచరిస్తున్నారు. హనుమ, భీమ, మధ్వారాయుల బృందావనాలకు విశేష పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం నుంచి ఆలయాలు భక్తులో కిటకిటలాడాయి.


ఆలయంలో పూజల్లో భక్తులు


శ్రీనాథ్‌కు జ్ఞాపిక అందిస్తున్న వాదీంద్రచార్యులు

మేలుకోటె పాఠశాల పునఃప్రారంభం


విద్యార్థులతో ఎమ్మెల్యే, కన్నడ సంఘాల ప్రతినిధులు

మండ్య, న్యూస్‌టుడే : 150 ఏళ్ల చరిత్ర కలిగిన మేలుకోటె ప్రభుత్వ పాఠశాలను మళ్లీ తెరిచారు. కొన్నేళ్లుగా మూతపడిన ఈ పాఠశాల పునఃప్రారంభానికి ఎమ్మెల్యే దర్శన్ పుట్టణ్ణ చొరవతో ప్రభుత్వం నిధులు విడుదల చేయగా, కొందరు దాతలు విరాళాలు ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే దర్శన్ పుట్టణ్ణ పాఠశాలను ప్రారంభించారు. పాఠశాల మూతపడినప్పటి నుంచి చుట్టుపక్కల బడులకు వెళుతున్న విద్యార్థులు మళ్లీ ఇక్కడికే తిరిగి వస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 8వ తరగతిని ప్రారంభించగా, వచ్చే రోజుల్లో పదో తరగతి వరకు విస్తరిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు సమవస్త్రాలు, బోధన పరికరాలను వితరణ చేశారు. కర్ణాటక పబ్లిక్ శాలగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయుడు, చెలువనారాయణస్వామి ఆలయం పాలక మండలి సభ్యుడు వి వెంకటరామేగౌడ ఎమ్మెల్యేకు సూచించారు. కార్యక్రమంలో మేలుకోటె గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు భవానీ హరిధర్, వివిధ సంఘాల ప్రతినిధులు కనగోనహళ్లి పరమేశగౌడ, ఆడేనహళ్లి సతీశ్, కాడేనహళ్లి రామచంద్రు, యోగ నరసింహగౌడ, చేతన్, పూర్ణిమ, చంద్రిక, స్మిత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

పన్ను ప్రణాళికల కోసం కొత్త పథకాలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : సమర్థవంత పన్ను ప్రణాళికను సులభతరం చేసేందుకు దేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగం బ్యాంక్‌లో ఒకటైన కర్ణాటక బ్యాంక్.. క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్ పథకాన్ని (మూలధనం లాభాల ఖాతా పథకాన్ని) ప్రారంభించింది. ఆదాయపు పన్ను చట్టంలోని నిబంధనల ప్రకారం అర్హత ఉన్న పునఃపెట్టుబడులను ప్లాన్ చేసుకునేటప్పుడు వినియోగించిన మూలధనం లాభాలను జమ చేసేందుకు ఇది వినియోగదారులకు అనుకూలమైన నిబంధనలకు అనుగుణమైన బ్యాంకింగ్ పరిష్కారాన్ని అందిస్తుంది. అర్హత గల మూలధనం ఆస్తుల బదిలీ ద్వారా లాభాలను పొంది నిర్దేశిత కాల పరిమితిలోగా పునఃపెట్టుబడి పూర్తి చేయాలని పన్ను చెల్లింపుదారుల కోసం ఈ క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్ పథకం రూపొందించింది. ఈ పథకం కింద వినియోగదారులు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్ కోసం క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్-ఏ (సేవింగ్స్ డిపాజిట్ అకౌంట్), నిధులను దీర్ఘకాలం పాటు నిల్వచేసేందుకు క్యాపిటల్ గెయిన్స్-బి (టర్మ్ డిపాజిట్ అకౌంట్). ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాఘవేంద్ర ఎస్.భట్ మాట్లాడుతూ కర్ణాటక బ్యాంక్‌లో వినియోగదారులు తమ ఆర్థిక వ్యవహారాలను విశ్వాసంతో నిర్వహించుకునేందుకు దోహదపడుతుందన్నారు. కేంద్రీకృత బ్యాంకింగ్ పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్ పథకాన్ని అందించేందుకు అనుమతి పొందిన అధీకృత బ్యాంక్‌ల్లో కర్ణాటక బ్యాంక్ ఒకటి. క్యాపిటల్ గెయిన్స్ అకౌంట్ పథకాన్ని పొందేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులు ఖాతా తెరిచే విధానాలు, పత్రాలు, కార్యచరణ తదితర వివరాల కోసం సమీపంలోని కర్ణాటక బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చని సూచించారు.

విద్యా, వృత్తి అవకాశాలను విస్తరిస్తాం


ప్రారంభిస్తున్న రఘురామ్, రమేశ్, తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : బెంగళూరు సిటీ విశ్వవిద్యాలయం అనుబంధ మల్లేశ్వరం మహిళా కళాశాలలో శనివారం కొత్త విద్యార్థినుల స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సినీ దర్శకుడు, నటుడు రఘురామ్ హాజరయ్యారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా, వృత్తి అవకాశాలను విస్తరించేందుకు కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. చదువులతో పాటు పాఠ్యేతర కార్యాకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. కళాశాల జీవితంలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దర్శకుడు రఘురామ్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో చదవాలని సూచించారు. డీన్ జ్యోతివెంకటేశ్ జ్యోతివెంటకేశ్ మాట్లాడుతూ జీవితంలోని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో రోటరీ బెంగళూరు పశ్చిమ విభాగం అధ్యక్షుడు రాజేశ్, కళాశాల ప్రిన్సిపల్ హేమమాలిని తదితరులు పాల్గొన్నారు.

బళ్ళారి
• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

పంచాయతీ లైబ్రేరియన్లకు వేతనాలు పెంచుతాం : ఖండ్రే

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీ గ్రంథాలయాల్లో పని చేసే లైబ్రేరియన్లకు రూ.19,200 కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే వెల్లడించారు. రాష్ట్రంలో దాదాపు 5,420 గ్రంథాలయాలున్నాయని, వాటిల్లో పని చేసే వారికి ప్రస్తుతం రూ.12 వేలే ఇస్తున్నట్లు వివరించారు. ఈ పరిస్థితిలో మార్పు తెస్తామని ఆయన ఆదివారం ఇక్కడ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కనీస వేతనం చెల్లింపు మా లక్ష్యమని అంగీకరించారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేసే లైబ్రరీ సెస్సు ద్వారా వేతనాలు చెల్లిస్తామన్నారు. గ్రామీణుల్లో పుస్తకాలు, పత్రికలు చదివే అలవాటు పెంచుతామని హామీనిచ్చారు.

భక్తిశ్రద్ధలతో జిహ్వేశ్వర జయంతి



తొట్టెల ఉత్సవంలో మహిళలు

రాయచూరు : స్థానిక తిమ్మాపూర పేటలోని దత్తాత్రేయ మందిరం ఆవరణలో జిహ్వేశ్వర జయంతిని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహానికి రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన, మహా మంగళహారతి పట్టారు. స్వకుళ సాలి సమాజం మహిళా మండలి సభ్యులు జిహ్వేశ్వరుడికి తొట్టెల ఉత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వర్గం ప్రముఖులు చంద్రశేఖర్ కిలకిలె, లక్ష్మణ్ పాండ్రే, జగన్నాథ్ జిందె, రవి క్షీరసాగర్, ఉదయకుమార్, మహిళా నేకారుల ఒక్కూట ప్రతినిధులు పుష్పావతి, జయశ్రీ పాల్గొన్నారు.

మట్టి గణపతి పూజకు గట్టి సంకల్పం


విక్రయానికి సిద్ధంగా ఉన్న చిన్న విగ్రహాలు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: వినాయక చవితికి ప్రతిష్ఠించే విగ్రహాలు అన్నింటినీ బంక మట్టితోనే చేయాలని కాలుష్య నియంత్రణ మండలి, ప్రభుత్వం చెవినిల్లు కట్టుకుని పోరుతున్నా. ఇప్పటికీ మార్కెట్‌లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ వర్ణాలు ఉపయోగించి చేసే రూపాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల దాడులు చేసి, పీఓపీ విగ్రహాలను అధికారులు స్వాధీనపరుచుకుంటున్నారు. ఎక్కువ శాతం కృత్రిమ విగ్రహాలు మార్కెట్టుకు తరలి వెళ్తున్నాయని సంప్రదాయ కళాకారులు ఆరోపిస్తున్నారు. ఆ విగ్రహాలను నియంత్రించకపోతే తామూ అదే తరహా పీఓపీ విగ్రహాలను తయారు చేసి విక్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలకు మెరుపు ఎక్కువ ఉంటుందని భావించే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని నగరంలోని వీధుల్లో టెంట్లు వేసుకుని విక్రయిస్తున్నారని మట్టితో విగ్రహాలను చేసి విక్రయించుకునే కళాకారుడు సంజీవ్ కుమార్ తెలిపారు. రెండు దశాబ్దాలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల సంఖ్య ఎక్కువ కావడంతో చెరువుల్లో నీరు, భూగర్భ జలాలు పాడవుతున్నాయని పర్యావరణవేత్తలు ఆక్షేపించారు. హావేరి జిల్లాలో 40 కుటుంబాలు, బెంగళూరులోని పాటరీ టౌన్‌లో మరికొన్ని కుటుంబాలు పోటీని, ఒత్తిళ్లను తట్టుకుని మట్టితోనే విగ్రహాలు తయారు చేస్తూ వస్తున్నారు. బంకమట్టితో చేసే విగ్రహాలతో పోల్చితే పీఓపీ విగ్రహాల ధరలు తక్కువ కావడంతో వినియోగదారులు వాటి కొనుగోలుకు మొగ్గు చూపిస్తున్నారని సంజీవ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. హావేరిలో కరోనా మహమ్మారి ముందు వరకు మట్టి విగ్రహాలే ఉండేవి. అక్కడ కూడా ఇప్పుడు పీఓపీ ఉపయోగించి చేసే వాటి సంఖ్య ఎక్కువైంది. హావేరిలో ఇకపై పీఓపీ వాడిన వాటిని వినియోగించవద్దని జాగ్రత్తతో పాటు, వాటిని తయారు చేసే వారి పైనా కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లాధికారి డాక్టర్ విజయ మహంతేశ్ దానమ్మనవర తెలిపారు.


భారీ విగ్రహాన్ని తయారు చేస్తున్న కళాకారుడు

గడువులోగా విస్తరణ పనులు పూర్తి


ఇంజినీర్‌తో మాట్లాడుతున్న ఎంపీ

రాయచూరు : రాయచూరు రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న విస్తరణ పనులను లోక్‌సభ సభ్యుడు కుమారనాయక్ ఆదివారం వీక్షించారు. ప్లాట్ ఫారాలు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్ల నిర్వహణ, స్వచ్ఛతా వ్యవస్థను పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ..నిర్ణయించిన మేరకు పనులు కాలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. వేగాన్ని పెంచి నిర్ణీత వ్యవధిలో ముగించాలని, నాణ్యతగా చేయించాలని అధికారులకు సూచించారు. లిఫ్ట్ నిర్మాణాలను శరవేగంతో పూర్తి చేయించాలని కోరారు. ప్రయాణికులకు మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు. స్టేషన్ మాస్టర్ అశోక్ కుమార్ మీనాతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తాను ఇక నుంచి తరచూ స్టేషన్ పర్యటనకు వస్తానని చెప్పారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జోన్ మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడి వేగంగా పనులు చేసేలా సూచనలు చేయాలని కోరారు. గతిశక్తి పథకం కార్యనిర్వాహక ఇంజినీర్ సమర్థ్, ఎలక్ట్రిల్ ఇంజినీర్ ఆద శ్రీధ్యాన్ ఉన్నారు.

లాల్‌బాగ్ గుండెల్లో గునపాలు

సొరంగ మార్గానికి వ్యతిరేకంగా భాజపా ఆధ్వర్యంలో ఆందోళన


లాల్‌బాగ్ కొండగట్టుపై బైఠాయించిన ఆందోళనకారులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సిల్క్ బోర్డు నుంచి హెబ్బాళ వరకు సొరంగ మార్గాన్ని నిర్మిస్తే లాల్‌బాగ్ సంరక్షణకు ముప్పు ఎదురవుతుందని భాజపా నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె నేతృత్వంలో లోక్‌సభ సభ్యులు తేజస్వి సూర్య, పీసీ మోహన్, డాక్టర్ మంజునాథ్, ఎమ్మెల్యేలు సీకే రామమూర్తి, రవి సుబ్రహ్మణ్య, పర్యావరణవేత్త యల్లప్పరెడ్డి తదితరులు ఈ అంశంపై ఆదివారం నగరంలో భారీ ఆందోళన నిర్వహించారు. ఉద్యానవనాల్లో ఐదు శాతం భూములను ప్రజావసరాలు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అనువుగా ప్రభుత్వం బిల్లును రూపొందించిందని తేజస్వి సూర్య ఆందోళన వ్యక్తం చేశారు. సొరంగ మార్గం నిర్మాణంతో లాల్‌బాగ్ చెరువు, వందల కోట్ల ఏళ్ల చరిత్ర ఉన్న ఏకశిలా బెట్ట తదితరాలకు ముప్పు ఎదురవుతుందని గుర్తుచేశారు. బెట్టపై కూర్చుని ప్రభుత్వానికి, సొరంగ మార్గానికి వ్యతిరేకంగా ఆందోళనకారులు నినాదాలు చేశారు.


ఆందోళనలో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, ఎంపీలు తేజస్వి సూర్య, పీసీ మోహన్, డాక్టర్ మంజునాథ్ తదితరులు

వచన సాహిత్యం నేటి తరానికి అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న పంపణ్ణ

రాయచూరు, న్యూస్‌టుడే: మెరుగైన జీవితానికి మార్గదర్శనం చేసే వచన సాహిత్యం నేటి సమాజానికి అవసరమని వీఏఎంఈఎస్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు పంపణ్ణ తెలిపారు. జిల్లా శరణ సాహిత్య పరిషత్, కదళి వేదిక సంయుక్తంగా నగరంలోని బసవశ్రీ పాఠశాలలో దత్తి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ముఖ్య అతిథిగా హాజరైన పంపణ్ణ మాట్లాడుతూ..సమానత, శ్రమ, దాసోహం, సత్యం, మానవతా విలువల ప్రాధాన్యాలను వచన సాహిత్యంలో వివరించారని వెల్లడించారు. ధార్మికతతో ముడిపడిన ఈ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. దానమ్మ, నిర్మలా పాటిల్, విజయలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

అవసరమైతే సమగ్ర సర్వే నిర్వహించండి


విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్

మాన్వి, న్యూస్‌టుడే: జిల్లాలోని మాన్వి, సిరివార తాలూకాలను కరవు పీడిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించాలని, అవసరమైతే మరోసారి సమగ్ర సర్వే నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికా భవనంలో జనతా దళ్ మాన్వి, సిరివార తాలూకాల అధ్యక్షులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 3 నెలల క్రితం వచ్చిన వర్షం ఆధారంగా రైతులు మెట్ట పంటలు సాగు చేశారు. తర్వాత వర్షాలు లేక పంటలు ఎండిపోవటం, పత్తి దిగుబడి తగ్గిపోయింది. విత్తనాలు విత్తిన శాతం ఆధారంగా తాలూకాలను కరవు పీడిత ప్రాంతాల జాబితా నుంచి తొలగించటం సరికాదన్నారు. చెక్‌డ్యాములు నిర్మాణంలో చూపిన శ్రద్ధను ఎత్తిపోతలపై ఎందుకు చూపలేదని నిలదీశారు. నాయకులు మల్లికార్జునపాటిల్ బల్లటగి, ఈరణ్ణ మర్లట్టి, శరణప్పగౌడ మద్లాపూర్ పాల్గొన్నారు.

వాహన సేవలతో హాజరాతి పెరుగుదల


రిబ్బన్ కత్తిరిస్తున్న ప్రజా ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే: కేపీటీసీఎల్ (కర్ణాటక పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్) సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ)లో పాఠశాల విద్యార్థులకు వాహనాలను సమకూర్చేందుకు, ఎల్‌కేజీ, యూకేజీ తరగతి గదులను నిర్మించేందుకు ముందుకురావడం శుభపరిణామమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బోసురాజు వ్యాఖ్యానించారు. ఆయన ఆదివారం నగరానికి సమీప యరమరాస్ క్యాంపులోని పాఠశాల వద్ద ఎంపీ కుమారనాయక్‌తో కలిసి వాహన సేవలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..సర్కారీ బడుల్లో బాగా చదువుకునే వాతావరణం కల్పించేందుకు ఇంకా మెరుగైన మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరముందన్నారు. విద్యా రంగం అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను ఖర్చు చేయటాన్ని స్వాగతిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. చిన్నారులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు శాంతప్ప, శివమూర్తి, అమరేగౌడ హంచినాళ, గోవిందరెడ్డి, నరసరెడ్డి పాల్గొన్నారు.

కారాగారానికి జ్ఞానేంద్ర

బెంగళూరు (మల్లేశ్వరం): కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పశు వైద్యాధికారుల నియామకాల్లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారి జ్ఞానేంద్ర కుమార్ గంగ్వార్‌ను న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. కోరమంగలలోని ఒకటో ఏసీఎంజే కోర్టు న్యాయమూర్తి నివాసంలో ఆయనను హాజరు పరిచారు. నేడు (సోమ) మళ్లీ కోర్టులో ఆయనను హాజరు పరచాలని సూచించారు. న్యాయమూర్తి ఆదేశాలతో జ్ఞానేంద్రను సీఐడీ అధికారులు పరప్పన అగ్రహార కారాగారానికి పంపించారు. విధానసౌధ ఠాణాలో జ్ఞానేంద్ర, శివశంకర్ సాహుకార్, మరికొందరు సభ్యులపై ఇప్పటి వరకు 4 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వివరాలను రాబట్టేందుకు మరోసారి తమ అదుపునకు అప్పగించాలని న్యాయమూర్తిని కోరతామని సీఐడీ అధికారులు తెలిపారు.

2న నారాయణ గురు జయంతి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో సెప్టెంబరు 2న నారాయణ గురు జయంతిని ఆచరిస్తారు. స్థానిక రంగమందిరంలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం మొదలవుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానించినట్లు కన్నడ, సంస్కృతి శాఖ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయన జీవన చరిత్రపై గంగావతి న్యాయవాది నాగరాజ్ ఉపన్యసిస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బుద్ధుడి తత్వాలపై అవగాహన


కరపత్రాలను ప్రదర్శిస్తున్న సమితి నిర్వాహకులు

సిరివార(మాన్వి), న్యూస్‌టుడే: పిల్లలకు బుద్ధుడి తత్వాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బుద్ధ ప్రతిష్ఠం సంచాలకుడు డాక్టర్ షణ్ముఖ తెలిపారు. స్థానిక ఐబీలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 12, 13 తేదీల్లో రాయచూరు రంగమందిరంలో జిల్లాకు చెందిన పిల్లలకు సాంస్కృతిక, క్విజ్, రచన తదితర పోటీ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. చిన్నారులు విషమయ, కలుషిత వాతావరణంలో పెరుగుతున్నారని వారిని వీటికి దూరం చేయటమే కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చన్నబసవ, సంఘం విభాగ ఉపాధ్యక్షురాలు సంతోష్ నందిని కార్యక్రమాల పూర్తి వివరాలను వెల్లడించారు. తాలూకా విలేకర్ల సంఘం అధ్యక్షుడు హనుమేష్, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మహేష్, శాంతప్ప, మహాలింగప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతితో చర్చ



కర్ణాటక వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో బెంగళూరు లోక్‌భవన్‌లో భేటీ అయ్యారు. సమాఖ్య నిర్వహిస్తున్న కార్యక్రమాలు, రానున్న వ్యవస్థాపక దినోత్సవం, పర్యాటక సమ్మేళనం తదితరాలను వివరించారు. వాటిలో ఒక కార్యక్రమంలో పాల్గొనాలని ఉప రాష్ట్రపతిని సమాఖ్య అధ్యక్షురాలు ఉమారెడ్డి కోరిన సందర్భమిదీ. చిత్రంలో రాజ్యసభ సభ్యుడు లెహర్ సింగ్ సిరోయా, సమాఖ్య ప్రతినిధులు టి. సాయిరాం ప్రసాద్, బీపీ శ్రీధర్, ఎంజీ బాలకృష్ణ తదితరులున్నారు **(న్యూస్‌టుడే, గాంధీనగర)**

సింధనూరు, తుర్విహాళలో ఘనంగా ఆరాధనలు


సింధనూరు తుర్విహాళ మఠంలో ఆరాధన వేడుకలో భాగంగా రాయర వేషధారణలో చిన్ని రాఘవేంద్రస్వాములు

సింధనూరు: సింధనూరు పట్టణ పీడబ్ల్యూడీ క్యాంపులోని నవ బృందావన రాయర మఠం, తుర్విహాళ గ్రామంలోని పురాతన రాయర మఠంలో ఆదివారం గురురాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ అనంతరం నవ బృందావనం పంచామృతాభిషేకం కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సవాల్ని ఘనంగా జరిపారు. తుర్విహాళ మఠంలో వరుసగా రెండు రోజులు జరిగిన రాయర ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. సింధనూరు మఠంలో రాయర ప్రసాద సమర్పణ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాలికను కడతేర్చిన యువకుడికి జీవిత ఖైదు

బెళగావి, న్యూస్‌టుడే : తన ప్రేమను నిరాకరించిందన్న కక్షతో ఒక బాలిక (16)ను హత్య చేసిన అమీర లాలసాబ్ జమాదార్ (26) అనే యువకుడికి చిక్కోడిలోని న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షను విధించింది. తాను వెంటపడి అడుగుతున్నా ప్రేమను అంగీకరించలేదని 2021 ఆగస్టు 1న ఆమెపై హారోగేరి వద్ద దాడి చేసి, కత్తితో పొడిచి నిందితుడు పరారయ్యాడు. చికిత్స పొందుతూ ఆమె మరణించగా, నిందితుడు ఆత్మహత్యకు విఫలయత్నం చేశాడు. పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి, కారాగారానికి పంపించారు. అభియోగపత్రాన్ని న్యాయస్థానంలో దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

ప్రాణంతీసిన 'మాంసం ముక్క'

బెళగావి, న్యూస్‌టుడే : మాంసం ముక్క కోసం జరిగిన గొడవలో సతిరామ్ (30) అనే వ్యక్తి ఆగస్టు 23న హత్యకు గురయ్యాడు. ఈ కేసులో అరుణ్‌కుమార్ బలిష్టర్ చౌహాన్ (32) అనే వ్యక్తిని ఘటప్రభ ఠాణా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వీరిద్దరూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫిలిబిత్ జిల్లా కబీర్ గంజ్ గ్రామానికి చెందిన వారు. మూడలగి తాలూకా హుణశ్యాళ గ్రామంలో ఉంటూ ఒక ఉక్కు పరిశ్రమలో పని చేసేవారు. ఆగస్టు 23న ఇతర కార్మికులతో కలిసి తమ షెడ్డులో మద్యం, మాంసంతో పార్టీ చేసుకున్నారు. మద్యం మత్తులో మిగిలిన మాంసం ముక్క కోసం వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. మద్యం మత్తులో పక్కనే ఉన్న కత్తి అందుకుని సతిరామ్ ఛాతీలో పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదవశాత్తు కిందపడినప్పుడు కత్తి గుచ్చుకుందని బాధితుడ్ని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించేందుకు ప్రయత్నించాడు. చికిత్స ప్రారంభించేలోగా సతిరామ్ మరణించడంతో అరుణ్ కుమార్ పరారయ్యాడని ఎస్పీ కె.రామరాజన్ తెలిపారు. గాలింపు చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేశాక.. హత్యకు దారితీసిన ఈ వివరాలు వెల్లడయ్యాయని వివరించారు. ఘటప్రభ ఠాణా పోలీసులు విచారణ చేపట్టారు.

ఆర్టీసీ డ్రైవరుపై దాడి

హావేరి, న్యూస్‌టుడే : తమ బైకు ముందుకు వెళ్లేందుకు దారి ఇవ్వలేదని బస్సు డ్రైవరుపై ఇద్దరు యువకులు దాడి చేసి పరారయ్యారు. గదగ నుంచి హావేరికి వస్తున్న బస్సు జీహెచ్ కళాశాల స్టాప్ వద్దకు వస్తున్నంతలోనే బైకుపై వచ్చిన దుండగులు అడ్డగించారు. బస్సు డ్రైవరు సునీల్ ఈశ్వరప్ప గదగ (43)ను బస్సు నుంచి కిందకు లాగి, ఖాకీ వస్త్రాలను చించి, దాడి చేసి పరారయ్యారు. బాధితుడ్ని చికిత్స కోసం జిల్లాసుపత్రిలో చేర్పించారు. బాధితుని ఫిర్యాదు, కొందరు ప్రయాణికులు తీసిన వీడియో ఆధారంగా నిందితులను గణేశ్ (20), బాలాజి (25) అనే యువకులుగా గుర్తించారు. వీరు సవణూరు తాలూకా హురళికొప్ప గ్రామానికి చెందిన వారని, పరారీలో ఉన్నారని హావేరి ట్రాఫిక్ ఠాణా పోలీసులు తెలిపారు.

గ్రామాలకు 'మధుసూదనసాయి' జలధార


మధుసూదన్‌సాయి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలో తాగునీటికి సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామాల్లో నీటి శుద్ధీకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సద్గురు మధుసూదన సాయి ప్రకటించారు. ఎంపికచేసిన గ్రామాల్లో ప్రతి కుటుంబానికీ నిత్యం 20 లీటర్ల తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తుమకూరులో నిర్వహించిన ఓ సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించామన్నారు. పుట్టపర్తి సత్య సాయి బాబా అనంతపురంతో పాటు పలు చోట్ల తాగునీటి సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. నేపాల్‌లో వరదలు సృష్టించిన విపత్తులో చిక్కుకున్న బాధితులకు సహాయాన్ని అందించేందుకు ఆ దేశంలో ఉన్న తమ బృందాలకు సూచనలు చేశామన్నారు. ఇక్కడి నుంచీ కొందరు వాలంటీర్లను పంపించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. పర్యావరణ మార్పులతోనే ఇటువంటి విపత్తులు ఎదురవుతున్నాయని చెప్పారు. వాతావరణంలో వేగంగా వచ్చే మార్పులను అడ్డుకోకపోతే విపత్తులను ఎదుర్కొనవలసి ఉంటుందని హెచ్చరించారు.

పంటల బీమా వైపు మొగ్గు

తాలూకా	రైతుల సంఖ్య	విస్తీర్ణం (హెక్టార్లలో)
లింగసూగూరు	31,005	36,959.4
రాయచూరు	20,774	22,559.6
మస్కి	18,510	23,608.6
మాన్వి	16,771	15,350.7
సిరివార	14, 615	15,789.4
సింధనూరు	7019	7651.4
అరకేరా	5116	5089.5
దేవదుర్గ	3175	3334.6
7	1,16,985	1,30,343.02

రాయచూరు, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితులతో పంట బీమా పథకానికి పెరిగిన గిరాకీ. కర్ణాటక రైతు సురక్షా ప్రధాన మంత్రి ఫసల్ (పంటల) బీమా పథకంలో చేరేందుకు జిల్లాలోని అన్నదాతలు ఆరంభంలో పెద్దగా ఆసక్తి చూపలేదు. ఇందులో చేరాలని అధికారులు పదే పదే కోరినా నిర్లక్ష్యం చేశారు. జులై మూడో వారం వరకు కేవలం 45,648 మంది ప్రీమియం కట్టారు. ఈ ఏడాది ఆశించినంత వానలు కురవని వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో గత నెల చివరిన పథకానికి ఊహించని స్పందన లభించింది. గడువు ముగిసే లోపు మొత్తం 1,16,985 మందికి చేరారు. 2016-17లో పథకం ప్రారంభమైన తర్వాత ఈ దఫా ఎక్కువ మంది నమోదు చేయించుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 3,92,944 మంది కర్షకులు ఉన్నారు. మూడో వంతు చేరారు. పత్తి, పెసలు, వేరుసెనగ, మొక్కజొన్న, ఉల్లిపాయి, వరి, సజ్జ, కంది, సూర్యకాంతి సాగుకు ప్రీమియం చేయించారు. పత్తి, కంది సాగుకు ఎక్కువ మంది రైతులు ప్రీమియం కట్టారు.


సాగవుతున్న వరి

అనాసక్తికి కారణం

పథకాన్ని అశాస్త్రీయంగా రూపొందించినందునే ఎక్కువ మంది చేరకపోవటానికి ముఖ్య కారణమని రైతు సంఘాలు విశ్లేషిస్తున్నాయి. పంచాయతీ పరిధి ఆధారంగా ప్రీమియం కట్టించుకుంటారు. ఉదాహరణకు ఒక పంచాయతీలో మొత్తం నాలుగు గ్రామాలున్నాయని అనుకుందాం. అన్ని పల్లెల్లోనూ పంటల నష్టం సంభవిస్తేనే పరిహారాన్ని చెల్లిస్తారు. రెండు గ్రామాల్లో నష్టం జరిగినా ఇవ్వరు. ఈ నిబంధనలతోనే సురక్షా బీమా వైపు మొగ్గు చూపడం లేదు.

హొస్రాణిలో సాంఘిక సంక్షేమ ఆయోగం సభ్యులు

మాన్వి, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఆయోగం బృందం హొస్రాణి గ్రామంలో పర్యటించింది. మృతురాలు అశ్విని కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. సాంఘిక సంక్షేమ బుడకట్టు ఆయోగం అధ్యక్షుడు డాక్టర్ మూర్తి ఎల్, అంబేడ్కర్ అభివృద్ధి మండలి నిగమం అధ్యక్షుడు నరేంద్రస్వామిల ఆధ్వర్యంలోని బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామని వారు భరోసా ఇచ్చారు. జిల్లాలో జరిగిన వరుస దళిత హత్యల గురించి వివరించి వినతి పత్రం అందించారు. సభ్యులు సునీల్ ఎం ఉక్కలి, ఎన్. దివాకర్, గీతా, డాక్టర్ హెచ్. ఎస్. శివరాము బృందంలో ఉన్నారు. ఎస్పీ అరుణాంగ్ష గిరి ఇతర అధికారులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న దళిత సంఘాల సంచాలకులు

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

30-08-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1630. 62	1625. 54
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	9,283	47,211
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	8,910	64,566
నీటి నిల్వ (టి.ఎం.సి)	96. 419	78. 272

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

జిల్లా స్థాయి షటిల్‌లో మెరిసిన అనన్య, హాసిని


రాయచూరు వేదికగా షటిల్ ఆడుతున్న సింధనూరు అనన్య, హాసిని

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో రాయచూరులో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి 14 ఏళ్లలోపు బాలికల షటిల్ బాడ్మింటన్ పోటీల్లో సింధనూరు మస్కి మార్గంలోని విద్యా పబ్లిక్ స్కూలు..హైస్కూలు విద్యార్థినులు అనన్య, హాసిని సత్తా చాటారు. జూన్ నెలలో తాలూకాస్థాయి విజేతలైన వీరిద్దరూ జిల్లాస్థాయిలో ఆదివారం తమ ప్రతిభను కనబర్చారు. వరుసగా సింగిల్స్, డబుల్స్ లోనూ ప్రథమస్థానాన్ని చేజిక్కించుకున్నారు. తొలుత డబుల్స్ పోటీలో హాసినితో కలసి విజేతగా నిలిచిన అనన్య ఆపై సింగిల్స్‌కు సిద్ధమైంది. అందులోనూ ప్రథమస్థానం కైవసం చేసుకోవడం ద్వారా ఇద్దరూ సింధనూరు కీర్తిని చాటారు. దీంతో సెప్టెంబరులో కలబురగిలో జరిగే విభాగస్థాయి పోటీలకు అర్హత పొందారు. తమ విద్యార్థుల ఘనతకు విద్యా స్కూలు యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. సంస్థ పాలనాధికారి వై.నరేంద్రనాథ్, ముఖ్య గురువు లక్ష్మీ సతీష్ విజేత విద్యార్థినులను అభినందించారు.